

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 18 నవంబరు 2025 పేజీలు 8

## డిసెంబర్ రెండవ వారంలో..

# ఎన్నికలు



- రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయం
- స్థానిక సంస్థల ఆశావహుల్లో హుషారు

**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. 50% బిసి రిజర్వేషన్లతో ఎన్నికలకు వెల్దాము అని ప్రభుత్వం ధృఢ నిశ్చయంతో ఉండడంతో కేంద్రం వద్ద రిజర్వేషన్ల బిల్లు పెండింగ్‌లో ఉంది. దీంతో కోర్టు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు అని స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులకు ఆదేశించడంతో ప్రభుత్వం పైన పేర్కొన్న మేరకు ఎన్నికలు నిర్వహిస్తారు అని ప్రచారం జరుగుతుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆశావహులు స్థానికి సంస్థల ఎన్నికల షెడ్యుల్ త్వరలో ఖరారు అవ్వడం ఖాయమని తెలియడంతో ఎంతో ఊషారుతో ఉన్నారు. వచ్చే నెల 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వం ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహిస్తుంది. ఆ తరువాత డిసెంబర్ 2వ వారంలో ఎన్నికలు నిర్వహించడానికి క్యాబినేట్ నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నెల 24వ తేదీలోగా ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం ప్రకటించాలని కోర్టు ఆదేశించడంతో ఎన్నికలు జరిగే పరిస్థితి కనిపిస్తుంది. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా యంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయి అని భావిస్తున్నారు. ఆ తరువాత నగర పంచాయితి, మున్సిపాల్టీలు, కార్పోరేషన్ల ఎన్నికలు జరిగే పరిస్థితి ఉందని పలువురు అంటున్నారు. ఏది ఏమైన చాలా కాలం తర్వాత ఎన్నికలు వస్తుండడంతో మండలాల్లో, గ్రామాల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ఆయా పార్టీల నుండి అభ్యర్థులు ఎన్నికలకు సిద్ధమౌతున్నారు.

# తరతరాలు గుర్తుండే విధంగా గచ్చుబావిని అభివృద్ధి చేస్తాం

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్.** తరతరాలు గుర్తుండే విధంగా గచ్చుబావిని అభివృద్ధి చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని సుభాష్ నగర్ కాలనీ లో ఉన్న నాలుగు వందల సంవత్సరాల పురాతన గచ్చుబావి శివాలయాన్ని సోమ వారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే సంద ర్శించారు, ముందుగా శివాలయంలో స్వామివా రికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గచ్చుబావిని పరిశీలించారు, ఈ సందర్భంగా గచ్చు బావిలో పేరుకుపోయిన పూడుక పనులు ప్రారంభిం చారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గచ్చిబావి ఎంతో పురాతన కాలం నాటిదని, గచ్చుబావి అభివృద్ధి కోసం ఇటీవల యువత, పుర ప్రముఖులు ముందుకు రావడం సంతోషకరమన్నారు, అదేవిధంగా పురాతన కట్టడాలు, దేవాలయాలు అభివృద్ధి పరిచేందుకు దేశవ్యాప్తంగా పర్యటిస్తున్న కల్పన గచ్చు బావి సందర్శించడం జరిగిందన్నారు, గతంలో కల్పన గచ్చుబావిని పరిశీలించినట్లు తెలిపారు, పర్యటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు ఈ ప్రాంత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చుట్టు ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తామన్నారు, గచ్చుబావిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు, కోటి రూపాయల్లో అభివృద్ధి అయితే మున్సిపాలిటీ నుండే గచ్చు బావి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు,

మిగతా 2లో

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## - ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట సూర్య:** వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సూచించారు మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో సింగల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటి సంబంధం ఉండదని ఏమైనా సమస్యలు వస్తే నిర్వాహకులు అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు లోడే రఘు మాజీ సర్పంచ్ లోకా రెడ్డి శివన్న పిట్టల రవికుమార్ దిరమల్లు యాదవ్ పెంటారావు రామకృష్ణ కేతపల్లి వెంకటయ్య గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి

- గుండుమాల్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం చేసిన జిల్లా కలెక్టర్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



**కోస్గి సూర్య న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో నెలనెలా ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయనివైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 26 మంది గర్భిణీల నమోదు కు గాను 22 సిజరిన్ కాన్పులు జరిగాయని, వాటిలో 15 ప్రైవేటులో



దవాఖానాలలో జరగగా, 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగాయని వైద్య సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలనీ ఆమె ఆదేశించారు. హెచ్.బి తక్కువ ఉన్న గర్భిణీలకు ఐరన్ మాత్రం అందించాలన్నారు. ఆస్పత్రిలో నిమోనియా కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని ఆరా తీశారు. టీబీ ముక్త్ అభియాన్ క్యాంపులు నిర్వహిస్తున్నారా అని క్యాంపులో ఎన్ని ఓపీలు చూస్తారని, క్యాంపులో మొబైల్ ఎక్స్ రే యంత్రం అందుబాటులో ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడిగిన కలెక్టర్ కు తాగునీటి సమస్య, ఒక ఇన్వెటర్ కావాలని సిబ్బంది కోరారు. న్యూట్రిషన్ డే, ఎన్సిడి స్క్రీనింగ్ గురించి వాకబు చేశారు. ట్యాబ్‌లో సరైనవివరాలు నమోదు

మిగతా 2లో

# తరతరాలు గుర్తుండే విధంగా గచ్చుబావిని అభివృద్ధి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)



కమిషనర్ మహమ్మద్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, జిల్లెల్ల రాములు, గోరేటి శ్రీనివాసులు, షేక్ ఏజాస్, భూపతిరెడ్డి, రమకాంత్ రెడ్డి, రామరాజు, సంతు యాదవ్, పాండురంగారెడ్డి, నానియాదవ్, జమ్మల శ్రీకాంత్, దున్న సురేష్, ఉన్నారు.

# రీజనల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీడ్స్ రైతులు



మదనాపురం సూర్య: మదనాపురం మండలం రామన్ పాడు గ్రామానికి చెందిన సీడ్స్ రైతులు రీజనల్ మేనేజర్ కు ఐకెపి సెంటర్లో వినతి పత్రం అందజేయడం జరిగింది. మేకల వెంకటస్వామి మాట్లాడుతూ మేము స్వీడ్స్ రైతులము మాకు ఇప్పుడు ఇచ్చే రేటు కంటే గిట్టుబాటు ధర 100 రూపాయలు అదనంగా ఇవ్వాలని ఐకెపి సెంటర్లో మద్దతు ధర 69 రూపాయలు పెరిగినందున మాకు పెంచి ఇవ్వగలరని రిజనల్ మేనేజర్కు ఏటి వినతిపత్రం పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడ్స్ రైతులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



పెబ్బేరు సూర్యన్యూస్: రంగాపురం గ్రామానికి చెందిన ఎద్దుల (బొగ్గు)రవి ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా బాధితకుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్‌నాయకులు పరామర్శించారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా మృతుడి కూతురు,కు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావలి బాలస్వామి(చిన్నోడు), సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గొల్ల బొంగు చిన్న కిష్టన్న,పిట్ట నాగేంద్రం,గొడుగు పెద్ద ఎల్లస్వామి,దాది రాములు, యుగంధర్, ఎద్దుల శివరాజు, మంద్ల నరేష్, బొగ్గు దామోదర్,బొగ్గు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# 19 నా జిల్లాస్థాయి టెన్నికాయిట్ ఎంపికలు



మాగనూర్ సూర్యన్యూస్: తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా టెన్నికాయిట్( రింగ్ బాల్) అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19 బుధవారం మక్తల్ శ్రీశ్రీ సత్యసాయి మందిరంలో బాలబాలికలకు జిల్లా స్థాయి టెన్నికాయిట్ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.దీప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా లోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల నుండి ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురుపాల్గొనాలని, ముఖ్యంగా బాల బాలికలు 01-01-2007 తరువాత జన్మించిన వారు అర్హులన్నారు. వారు బోనఫైడ్, ఆధార్ కార్డ్, 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 9 గంటలకు శ్రీ సత్యసాయి మందిరంలో రిపోర్ట్ చేయాలనిఆమె తెలిపారు.ఈ పోటీలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో క్రీడా ప్రతిభను చాటిన బాల బాలికలను ఎంపిక చేసి,ఈ నెల 20న హనుమకొండ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని బి. దీప పేర్కొన్నారు. కాబట్టి అర్హులైన విద్యార్థులు ఈ క్రీడలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రులలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో బాలబాలికలకు ఐరన్ ఫోలిక్ మాత్రలను ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో 20 మంది పిల్లలకు గాను 14 మంది ఉండటంపై వివరణ కోరారు. కేంద్రం అపరిశుభ్రంగా ఉండటం, లైట్లు సరిగ్గా లేకపోవడం గమనించిన కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అంగన్వాడిలాతీరు మరకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధిలోని ముదిరెడ్డి పల్లిలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. మండలంలో మొత్తం 104 ఇండ్లు మంజూరు కాగా కొత్తగా నిర్మించిన 6 ఇండ్లను ఆమె ప్రారంభోత్సవం చేశారు. వారం రోజులలో మరో 20 ఇండ్లు నిర్మాణంపూర్తి జరుగుతోందని అధికారులుతెలిపారు. ఈసందర్భంగా కడ చైర్మన్ వెంకట్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్, హౌసింగ్ పీడీ శంకర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్: డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పెండింగ్ పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేసి, డిసెంబర్ లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆర్టీసీ డిపోకు సమీపంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనుల పెండింగ్ వివరాల పురోగతిని పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ రానున్న డిసెంబర్‌లోగా గృహాల ప్రారంభోత్సవం చేపట్టనున్నందున, మిగిలి ఉన్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా అధికారులు జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన 195 ఇళ్లలో విద్యుత్ సౌకర్యాలు, ప్లంబింగ్, ఫ్లోరింగ్, పెయింటింగ్ పనులు మిగిలి ఉన్నందున, వాటిని ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారి నుంచి ఇళ్ల వరకు చేరుకునేలా రహదారి పనులు చేపట్టి పూర్తి చేసి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వాతావరణం కల్పించాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టి, పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టి, అక్కడ నివసించే ప్రజలకు ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని మున్సిపల్ శాఖకి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, గృహ నిర్మాణ శాఖాధికారి సంగప్ప, ఈఈ పంచాయతీరాజ్ విజయ్ కుమార్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# 26న నిరసన దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ



పాలమూరు సూర్య న్యూస్: ఈనెల 26న నిరసన దీక్ష చేపట్టనున్నట్టు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో నిరసన దీక్ష గోడపత్రికలను ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొంతమంది వ్యక్తులు కుట్రపూరిత ప్రచారాలకు తెర లేపుతున్నారని, లంబాడాలపై జరుగుతున్న కుట్ర, కుతంత్రాలు,అన్యాయాలకు వ్యతిరేకంగా నిరసనగా 26నచలో మహబూబ్ నగర్ పేరుతో జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమానికి లంబాడాలు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జీవీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, నాయకులు రమేష్ నాయక్, నరేష్ నాయక్, భాస్కర్ నాయక్, పూర్య నాయక్, రాజు నాయక్, తరుణ్ నాయక్, గోపాల్ నాయక్, మహేష్ నాయక్ పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు

## - స్వామివారికి ఆభరణాలు తొలగింపు - ఆత్మకూరు ఎస్‌బిఐ బ్యాంకుకు తరలింపు

## - అమావాస్య వరకు కొనసాగనున్న శ్రీ కురుమూర్తి జాతర



చిన్నచింతకుంట సూర్యన్యూస్: తెలంగాణ పల్లె ప్రజల ఆరాధ్య దైవమైన రెండవ తిరుమల తిరుపతి దేవస్థానముగా దిన దినము అభివృద్ధి చెందుతున్న మహబూబ్నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలోని అమ్మపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నా బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి ఉత్సవాలలో భాగంగా గత నెల అక్టోబర్ 26న శ్రీ కురుమూర్తి స్వామి వారికి అలంకరించిన బంగారు ఆభరణాలను అధికారుల సమక్షంలో సాంప్రదాయ పద్ధతిలో ఆలయ అర్చకులు తొలగించారు స్వామికి ఈనెల 7న తొలగించనున్న అలంకరణ కార్యక్రమం వర్షం ప్రభావం వ్యాపారస్తులు భక్తులు కోరిక మేరకు ఈనెల 17 సోమవారం వరకు పొడిగించడం జరిగింది ఉదయము ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరము స్వామివారికి ఆభరణాలను తొలగించారు స్థానిక పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు మధ్యన వనపర్తి జిల్లా ఆత్మకూరులోని ఎస్ బి ఐ బ్యాంకుకు ఆభరణాలను తరలించారు అక్కడ ఎస్ బిఐలో ప్రత్యేక లాకర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆభరణాలను భద్రపరిచారు భక్తులు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నట్లు శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానము చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి తెలిపారు శ్రీ కురుమూర్తి స్వామి వారికి బంగారు ఆభరణాలను తొలగించినప్పటికీ అమావాస్య వరకు జాతర బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నట్లు తెలిపారు బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఇబ్బందులను తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లు వారు పేర్కొన్నారు భక్తులతో పోటెత్తిన కురుమూర్తి జాతర శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నది సోమవారము భక్తులు జాతరకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి మట్టి కుండలలో పచ్చిపులుసు పరమాన్నం నైవేద్యము సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు క్యూ లైన్ తో భక్తులు కిక్కిరిసిపోయారు ఉద్దాల మండపంలో స్వామివారి పాదుకలను దర్శించుకుని పునీతులయ్యారు శ్రీ కురుమూర్తి స్వామి కొండలు భక్తుల గోవింద నామస్మరణతో మారుమోగాయి ఆలయ ముఖద్వారం నుంచి స్వామివారి ప్రధానాలయము వరకు మెట్లపై ఆలయ ప్రాంగణం లో మహిళలు దీపాలను వెలిగించి తమ తమ ముక్కులను చెల్లించుకున్నారు స్వామి వారి ఆభరణాల తరలింపు కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతతో ఆత్మకూరులోని ఎస్ బి ఐ బ్యాంకు తరలించారు ఈ అలంకారం తొలగింపు కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు నాగరాజు ఉంద్యాల శేఖర్ కమలాకర్ భాస్కర చారి భారతమ్మ గోపాల్ బాదం వెంకటేశ్వర్లు చక్రవర్దన్ రెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ శివానంద చారి జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ ప్రధాన అర్చకులు వెంకటయ్య అర్చకులు సత్యనారాయణ అనంత విజయ్ లక్ష్మీనరసింహ చార్యులు వెంకటేష్ భక్తులు వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై పత్తి రైతులు నిరసన

## - కొనుగోళ్లు నిలిపివేయడంపై రైతుల ఆగ్రహం - విజయ కాటన్ మిల్లు ఎదుట రాస్తారోకో, నిలిచిన వాహనాలు

## - స్పందించిన అధికారులు : హామీతో విరమించిన ఆందోళన



ఊట్కూర్ సూర్య న్యూస్ : పత్తి కొనుగోళ్లు ఆకస్మికంగా నిలిచిపోవడంతో ఆగ్రహించిన స్థానిక రైతులు సోమవారం ఊట్కూర్ మండల శివారులోని విజయ కాటన్ మిల్లు ఎదుట నారాయణపేట%-%మక్తల్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగి, రోడ్డుకు ఇరువైపులా భారీగా ట్రాఫిక్ స్తంభించింది. మక్తల్ నుంచి నారాయణపేటకు వెళ్తున్న పలు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ?పత్తి అమ్మకం కోసం రైతులు పది రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్నారు. బుకింగ్‌తోపాటు ట్రాక్టర్ల కిరాయి భారం భరించి మరీ పత్తిని మిల్లుకు తీసుకొచ్చారు. అయితే, కొనుగోళ్లు ఆకస్మికంగా నిలిపివేయడం తమకు తీరని నష్టం కలిగిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "స్లాట్ బుకింగ్ కోసం వారం నుంచి పది రోజుల వరకు సమయం పడుతోంది. పైగా, ట్రాక్టర్లు రోజుల తరబడి ఇక్కడే నిలిపి ఉంచితే కిరాయి భారం రెట్టింపు అవుతుంది. ఇలా కొనుగోలు నిలిపివేయడం అన్యాయం" అని రైతులు మండిపడ్డారు. ?పరిస్థితి తీవ్రతను గమనించిన పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఎస్.ఐ రమేష్ మరియు తహసీల్దార్ చింత రవి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను సావధానంగా విన్నారు. తక్షణమే కొనుగోళ్లు తిరిగి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అధికారుల భరోసాతో రైతులు తమ నిరసన కార్యక్రమాన్ని విరమించారు. దీంతో సుమారు గంట తర్వాత ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి.

# వ్యవసాయ సబ్సిడీ యంత్రాలకు దరఖాస్తు చేసుకోండి

## - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల రైతులకు వ్యవసాయ వ్యవసాయానికి ఉపయోగ పడే సబ్సిడీ యంత్రాలు మంజూరైనట్లు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మండల వ్యవసాయ అధికారి అరవింద్ తెలిపారు. సోమవారం వ్యవసాయ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. బ్యాటరీ స్ప్రేర్స్ జనరల్ 63 , ఎస్సీ లకు 13 ,ఎస్టి 8 ,మొత్తం 84 ,పవర్ స్ప్రేర్స్ ,జనరల్ 17 , ఎస్సీ 4 ,ఎస్ టీ 2 ,మొత్తం 23 ,రోటో వెయిటర్స్ జనరల్ 4, ఎస్సీ లకు 1, మొత్తం 5, సీడ్ ఫర్టిలైజర్స్ డ్రిల్ (విత్తనాలు ఎరువులు వేగంగా చర్య యంత్రం) జనరల్ 1,డిస్కో హారో జనరల్ 5, ఎస్సీల 1 ఎస్టీల 1 మొత్తము 7 , బాండ్ ఫార్మర్ (వడ్లు చల్లే యంత్రం పవర్ విడర్ గడ్డి కోసే యంత్రం )జనరల్ 1, బ్రాస్ కట్టర్ ,జనరల్ 1 ఎస్సీలకు 1, మొత్తం 2, పవర్ టిలర్ ఎస్సీలకు ,మొత్తం 126 యంత్రాలు మంజూరైనట్లు వారు తెలిపారు . ఈ యంత్రాలలో ఎస్సీ ఎస్టీలకు 50 శాతం బీసీలకు 40 శాతం సబ్సిడీ ఉంటుందని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు కళలలో రాణించాలి : మహిపాల్ రెడ్డి



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు కళలలో రాణించి ప్రతిభ చూపాలనీ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అన్నారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాల శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోపట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన దేశ భక్తి గీటాల పోటీలలో 70మంది విద్యార్థులు పాల్గొని పోటాపోటిగా గీతాలను ఆలపించారు. ఈపో టిలకు న్యాయ నిర్ణేతగా ఎస్పి అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు చదువుతోపాటు తమకు ఇష్టమైన కళలు నేర్చుకోని దేశ సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడి దేశానికి ఉపయోగ పడే ప్రయోజకు లుగా తయారై బారతీయుల ఘన కీర్తిని ప్రపంచానికి చాటలని అన్నారు. ఈ కార్యక్రమంలో లై బ్రెరియన్ శిల్ప, రామ్మోహన్, పిడి పర్వీన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును బాగు చేయించిన జిన్నింగ్ మిల్ యజమానులు



**ఐజ సూర్య న్యూస్ :** గత వారం కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న రోడ్డును, ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆదేశానుసారం, స్థానిక జిన్నింగ్ మిల్ యజమానులు తక్షణమే బాగు చేయించారు. ఈ చర్య పట్ల ఆ మార్గంలో ప్రయాణించే వివిధ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మేడికొండకు పోయే మార్గంలో కల్వర్ట్ దగ్గర రోడ్డు పూర్తిగా ధ్వంసమై, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో ఈ మార్గాన్ని నిత్యం ఉపయోగించే అనేక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిపై సమాచారం అందుకున్న డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్, ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక పారిశ్రామికవేత్తలకు ఆదేశాలు జారీ చేశారు. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు, జిన్నింగ్ మిల్ యజమానులు అయిన భూంపురం నరసింహ రెడ్డి అండ్ పార్టనర్స్, శేషంపల్లి తిమ్మారెడ్డి, సత్యమయ్య, బాబేశయ్య, మల్లారెడ్డి అండ్ పార్టనర్స్ వెంటనే స్పందించారు. ఈ పారిశ్రామికవేత్తలు కలిసికట్టుగా దాదాపు యాభై వేల రూపాయల సొంత ఖర్చుతో దెబ్బతిన్న రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయించారు. ఈ తక్షణ మరమ్మతు ద్వారా ఆయా గ్రామాలప్రజలకు ప్రయాణ ఇబ్బందులు లేకుండా చేశారు. జిన్నింగ్ మిల్ యజమానుల మానవతా దృక్పథం, ప్రజా సమస్యల పట్ల వారి నిబద్ధతను స్థానికులు కొనియాడారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే స్పందించిన డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ కి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్డును బాగు చేయించిన జిన్నింగ్ మిల్ యజమానులకు వివిధ గ్రామాల ప్రజలు ప్రయాణీకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# స్వకుల వివాహాలు దేశ అభివృద్ధికి ఆటంకమే

## - ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలి - మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం



**పాలమూరు సూర్య న్యూస్:** స్వకుల వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకమేనని కుల మతాంతర వివాహాలు చట్టబద్ధమైనని, వివాహమనేది సహజీవన ఒప్పందమని ప్రభుత్వం పౌరసమాజం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని మాజీపార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్‌నగర్ అప్పనపల్లి వైట్ హౌజ్ కన్వెన్షన్ హాల్ లో బెంగాల్ కు చెందిన అనురూప, తెలంగాణ మహబూబ్ నగర్ కు చెందిన ముకేశ్ రాజుల ఆదర్శ వివాహం కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగింది.కేవీపీ ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి టిస్కైలాబ్ బాబు పూలదండలు మార్పించి ప్రమాణ పత్రాలపై సంతకాలు పెట్టించి వివాహం జరిపించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు అధ్యక్షత వహించారు. మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ స్వకుల వివాహాలు సమాజాభివృద్ధికి ఆటంకంగా నిలుస్తాయని మత కులపరమైన ఆచారాల పేరుతో ఆధునిక మానవులను మధ్యయుగాల కాలంలోకి నడిపిస్తున్నారని చెప్పారు శాస్త్ర సాంకేతిక రంగం ఆకాశం ఎత్తుకు ఎదుగుతుంటే మతకులపరమైన విద్వేషాలు మరొకవైపున రెచ్చగొట్టబడుతున్నాయని చెప్పారు, నేటి యువతరం కులం కంటే గుణం గొప్పదై మతం కంటే మానవత్వం గొప్పదై ఆలోచించాలని చెప్పారు భారతదేశం ఆధునికత వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు వియత్నాం దేశంలో వివాహాలు పైసా ఖర్చు లేకుండా పెళ్లిళ్లు జరుగుతాయని చెప్పారు ఆదర్శ వివాహాలు చేసుకున్న వారు సమాజానికి ఆదర్శంగా ఉండాలన్నారు ఉభయ కుటుంబాల పట్ల సమాజం పట్ల గౌరవంగా మెదులుకోవాలని చెప్పారు స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గాంధీజీ రాజాజీ వేర్వేరు కులాల అయినప్పటికీ వివాహ బంధాలు ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు బిజెపి నేతలు హిందూ మతోన్మాదం పేరుతో నేడు రచ్చ చేస్తున్నారని, కానీ బిజెపి అగ్ర నేతల కుటుంబాలలో అత్యధికంగా ముస్లింలతో వివాహం జరిపించారని చెప్పారు. బయటకు రెచ్చగొట్టే విద్వేషాలన్నీ కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని గుర్తు చేశారు. కులాంతర వివాహాలను పౌర సమాజం ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వధువు తల్లిదండ్రులు పరూల్ నాయక్, సంజయ్ నాయక్ వరుడి తల్లిదండ్రులు ఆది మునీశ్వరమ్మ మాణిక్యం రాజు పుష్పగుచ్చాలు వేసి వధూవరులను అభినందించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు, పి జయలక్ష్మి సిపిఎం వనపర్తి,నాగర్ కర్నూల్, నారాయణపేట, జిల్లాల కార్యదర్శులు పుట్ట ఆంజనేయులు, వర్ధం పర్వతాలు సిపిఎం జిల్లా నాయకులు కిల్లీ గోపాల్ కురుమూర్తి పద్మ, బుద్ధిష్టి సొసైటీ నాయకులు ఆది లక్ష్మయ్య, డాక్టర్ విజయకాంత్, డాక్టర్ రజనీకాంత్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, లక్ష్మయ్య, మోహన్, జగన్ పాల్గొన్నారు.

# చెన్నపురావుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పంపిణీ

## - మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ చేతుల మీదుగా అందజేత
## - ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలపరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను ఘనంగా అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల గృహ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం భాగంగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆహ్వానంతో ప్రధాన అతిథిగా హాజరైన పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ మునుపటి కెసిఆర్ ప్రభుత్వం 10 ఏళ్లపాటు పాలించి రాష్ట్రాన్ని అప్పులపాలచేసింది. కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చినప్రతిహామీని నెరవేర్చుతూ ప్రజలకు వద్ద అండగా నిలుస్తుందని. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయమే ఇందుకు నిదర్శనం అని అన్నారు. లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేసిన సూర్య ప్రతాప్ గౌడ్, వారి ఇండ్ల నిర్మాణానికి శుభారంభంగా కొన్ని గృహాల వద్ద బేస్మెంట్ పూడిక తొలగింపులో స్వయంగా పాల్గొని గడ్డపార పట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మార్కెట్ చైర్మన్ దండు నరసింహ, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు వీ. సత్యం, పగడాల చిన్నయ్య, ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి, వెంకటస్వామి, ఎంపీటీసీలు రామచంద్రయ్య, ఆది ధర్మేందర్, కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎం.డి. రసూల్, కాంగ్రెస్ నాయకుడు గుమ్మకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పేదల ఆశయాలు నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కొల్లాపూర్ అభివృద్ధి ప్రదాత మంత్రి జూపల్లి కృష్ణారావు కి మా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.

# ఘనంగా ముదిరాజ్ మహా సభలను జరుపుకుందాం

## - ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** "తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుక లను ఈ నెల 21న ఘనంగా జరుపుకుందామని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ సరాఫ్ అన్నారు.సోమవారం మహ సభల పోస్టర్ ను జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. అలాగేప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా "పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా- ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా" మొట్టమొదటి సారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచమత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014 సంవత్సరంలో ఆవిర్భవించిందనీ తెలిపారు. "తెలంగాణ ముదిరాజ మహ సభఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన సంఘం "తెలంగాణ ముదిరాజ్ మహాసభ".అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందనీ అనటంలో ఎటువంటి సందేహం లేదు అన్నారు. గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉందనీ అన్నారు. అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా ఎవరి గ్రామంలో వారు ప్రతి గ్రామంలో ఉదయం 9:00 గంటలకు ముదిరాజ్ జెండా ఎగురవేసి, నారాయణపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న జిల్లా మత్స్య సహకార సంఘం కార్యాలయం వద్ద కు ఉదయం 11:00 చేరుకొని ముదిరాజ్ జెండా



ఎగరవేయాలి సంబరాలు జరుపుకుందామని కోరారు. "తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు" ప్రపంచ మత్స్యకా రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని పిలుపు నిచ్చారు.ప్రతి ముదిరాజులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బి.వెంకటయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎం.కాంత్ కుమార్, జిల్లా ఆర్.టి.ఎ.మెంబర్ పోషల్ రాజేష్, ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు ఎం.రాము, పి.ఎ.సి.యస్. డైరెక్టర్ సంకలపూరం మల్లేష్ , డాక్టర్ కాకర్ల భీమయ్య,పళ్ళ వెంకట్రాములు, బపన్ పల్లి పరమాత్మ , సంజీవ్ రిపోటర్ , గౌడుగు లక్ష్మణ్,సిరి, పాండు, ఓబణ్ణ , గబ్బర్ రాజు,నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం చివరి సోమవారం ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైలం ఉత్తర ద్వారంగా వెలిసిన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రంలో కార్తీక మాసం చివరి సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శ్రీ ఉమామహేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉమా మహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవ రెడ్డితో కలిసి శ్రీ ఉమామహేశ్వర దేవాలయ పరిసర ప్రాంతాలలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు, త్వరలోనే ఉమామహేశ్వర క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు దేవస్థానం పాలక మండలి డైరెక్టర్లు, ఆలయ అర్చకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కరాటే ట్రైనింగ్ సెమినార్



**గోపాలపేట సూర్య :** హైదరాబాద్ పట్టణంలోని విక్టరీ షోటో కాన్ కరాటే డోజొ నందు ఇంటర్నేషనల్ కరాటే ట్రైనింగ్ సెమినార్ నిర్వహించాలని అందులో గోపాల్పేటకు చెందిన జై నిఖిల్ యాదవ్ జస్వంత్ పవన్ యాదవ్ గణేష్ యాదవ్ వాసుదేవ్ యాదవ్ శిక్షణ శిబిరంలో కటాస్ స్పైరింగ్ నాంచాక్ కర్ర సామ్ ట్రైనింగ్ పొందినట్లు మాస్టర్ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా స్టైల్ చీఫ్ కరాటే ఆరు మల్లికార్జున గౌడ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి బ్లాక్ బెల్ట్ తో పాటు సర్టిఫికెట్స్ ను అందజేశారు వీరిని గ్రామస్తులు అభినందించారు.

## వల్లంపల్లి పాఠశాలలో చదువుల పండుగ విద్యార్థుల ప్రతిభకు గ్రామ పెద్దల ప్రశంసలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని వల్లంపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం చదువుల పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, పాఠశాల విద్యాశాఖ%-%సమగ్ర శిక్ష నారాయణపేట సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా స్పెల్ బి పోటీలో మొదటి బహుమతి సాధించిన పి. నిత్యను ప్రత్యేకంగా అభినందించారు. ఇకముందు జరిగే పోటీల్లో కూడా పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి గ్రామానికి పేరు తీసుకురావాలని గ్రామ పెద్దలు ఎడవల్లి రాములు, మన్నె చంద్రశేఖర్, మన్నె రాజు, ఎడవెల్లి హనుమంతు ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్, ఎల్లప్ప, జంబన్నతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీజీ కోర్సులలో మిగిలిన ఖాళీల భర్తీ స్పాట్ అడ్మిషన్లు

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** అకాడమిక్ ఇయర్ 2025%-%26 కు సంబంధించి పీజీ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి స్పాట్ అడ్మిషన్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ఎం వి ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ కే పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. మిగిలిన సీట్ల వివరాలు ఎం ఎస్సీ కోర్సుల విభాగంలో బోటనీ 13 సీట్లు,కెమిస్ట్రీ %-% 13 సీట్లు,కంప్యూటర్ సైన్స్ 43 సీట్లు ఉన్నాయని తెలిపారు. టీజీ సి పి జిఈటీ-2025 క్వాలిఫై అయిన అభ్యర్థులను ర్యాంక్ ఆధారంగా పరిగణనలోకి తీసుకోబడతారు. సీట్లు ఖాళీగా ఉన్నప్పుడు, సంబంధిత అర్హత పరీక్షలో కనీసం 50% మార్కులు పొందిన అభ్యర్థులకు అవకాశం ఇవ్వబడుతుంది. అడ్మిషన్ సమయంలో అసలు సర్టిఫికెట్లు తప్పనిసరిగా సమర్పించాలి. 11 నవంబర్ లోగా స్పాట్ అడ్మిషన్ కు దరఖాస్తు చేసుకోవాలి. స్పాట్ అడ్మిషన్ల ద్వారా అడ్మిట్ అయిన వారికి ఫీ రీయింబర్స్‌మెంట్ వర్తించదు. ఈ స్పాట్ అడ్మిషన్లు అఫిలియేటెడ్ కాలేజీలకు మాత్రమే వర్తిస్తాయి. అభ్యర్థులు కాలేజీ పీజీ అడ్మిషన్ సెల్‌ను సంప్రదించి, కార్యాలయ పనివేళల్లో దరఖాస్తులు సమర్పించవచ్చు. మరిన్ని వివరాలకు ఎం.వి.ఎస్ గవర్నమెంట్ డిగ్రీ ,పీజీ కాలేజ్ ఆటోనమస్ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

# ఉమామహేశ్వర దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట సూర్యన్యూస్:** శ్రీశైలం ఉత్తర ద్వారంగా వెలిసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ను మరింత అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఉమామహేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్రణాళికతో అభివృద్ధి చేయడం జరుగుతుందని నేటి నుండి శ్రీ ఉమామహేశ్వరానికి దర్శించుకునే భక్తులకు ఉచితంగా స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తామని, ఉమామహేశ్వరం వచ్చేదారిలో ఉన్న ఫారెస్ట్‌టోల్ గేట్‌ను త్వరలో ఎత్తివేయడం జరుగుతుందన్నారు. గత కొన్ని రోజుల క్రితం భారీ వర్షాలు తుఫాను కారణంగా ఉమామహేశ్వర క్షేత్రం నందు కొండ చర్యలు విరిగిపడి కార్యనిర్వాహక అధికారి కార్యాలయం యాగశాల మొదలైనవి ధ్వంసం కావడం జరిగింది, వాటిని త్వరలోనే కూల్చి కొత్తవి ఏర్పాటు చేయడానికి ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉమామహేశ్వర క్షేత్రానికి మరింత అభివృద్ధి చేయడానికి సంబంధిత శాఖ అధికారులు మంత్రులు దృష్టికి తీసుకెళ్లి ఉమామహేశ్వర దేవాలయం పర్యాటక రంగానికి టూరిజం డెవలప్మెంట్ కు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తమ వంతుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవరెడ్డి, మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ నరసింహారావు, ఈవో శ్రీనివాసరావు, పాలకమండలి డైరెక్టర్లు, భక్తులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - ప్రభుత్వ బ్యాంకుల్లో నేతన్నలకు వడ్డీ లేని రుణాలు అందించాలి
### - 11 రకాల చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి
### - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





**అమరచింత, సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అన్నిటిని తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో చేనేత కార్మికుల స్థితిగతులపై నేతన్నల సమస్యలను తెలుసుకోవడం కోసం ఇంటింటి దగ్గరికి వెళ్లి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల రుణమాఫీ ప్రకటించి ఏడాదిన్నర గడిచిపోయిన ఇంకా కార్మికులకు రుణమాఫీ కాలేదని ఆయన ఆందోళన చెందారు. ప్రభుత్వం 48 కోట్ల నిధులను మంజూరు చేసి రుణమాఫీని అమలు చేయాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన చేనేత కార్మికులకు వేస్తున్న జియో ట్యాగ్ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఆయన కోరారు. జియో ట్యాగ్ ఉన్న నేతన్నలకు త్రిఫ్ట్ ఫండ్ పథకం అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలలో పేరుకుపోయిన వస్త్ర నిల్వలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఉపాధి కల్పనా కోసం ప్రభుత్వ రంగ సంస్థలకు ఏకరూప దుస్తులను చేనేత మగ్గాలపై నేసిన వాటిని సరఫరా చేయాలని జాన్ వెస్లీ ప్రభుత్వానికి కోరారు. చేనేత కార్మికులకు నష్టదాయం కలిగించే డూప్లికేట్ ప్రింటింగ్ చేనేత వస్త్రాలను అరికట్టించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలను అందించినట్లుగా చేనేత వస్త్రాలైన చీర, ధోవతి, లుంగీలను వినియోగదారు లకు అందించాలని కోరారు. చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద వడ్డీ లేని కొత్త రుణాలను ఐదు లక్షలు రూపాయలు అందించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన కోరారు. చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా పథకాన్ని అమలయేటట్లు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. 11 రకాల వస్త్రాలను రిజర్వేషన్ చట్టాన్ని తప్పకుండా అమలు అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి కార్మికునికి ఇంటితోపాటు వర్క్ షెడ్యూలను నిర్మించేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే అమలు అయ్యేటట్లు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిఎస్. గోపి, జిల్లా కమిటీ సభ్యులు బి. వెంకటేష్, ఆర్ ఎన్. రమేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు టి. రాఘవేంద్ర, నాయకులు శ్యాంసుందర్, బుచ్చన్న, చేనేత కార్మికులు దామోదర్, శంకర్, రాములు, శేషు, కురుమన్న, నరసింహ, మహమూద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీల్లో లింగాల ముఖేష్ అకాడమి విద్యార్థుల ప్రతిభ



**లింగాల, సూర్యన్యూస్:** వెన్నుతట్టి ప్రోత్సహించాలే ఏరంగంలోనైనా రాణిస్తామని నిరూపించారు. నల్లమల అటవీ ప్రాంతంలోని మండల కేంద్రమైన లింగాలకు చెందిన ముఖేష్ కరాటే అకాడమీ విద్యార్థులు. ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జడ్చర్లలో జరిగిన ఎంకేఎల్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి కరాటే లీగ్ లో లింగాల ముఖేష్ అకాడమీ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుచుతూ 7 బంగారు,4 రజతాలు,4 కాంస్యంతో మొత్తంగా 15 పథకాలను సాధించి సత్తా చాటడం పట్ల పలువురు సోమవారం లింగాలలో జరిగిన కార్యక్రమంలో హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం ఏఆర్ స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో జడ్చర్లలో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఎంకేఎల్ కరాటే లీగ్ పోటీల్లో లింగాల ముఖేష్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కటాస్ విభాగంలో సృజన, దిలీప్, నిహాంత్, గితీష్, రాజశేఖర్ స్పైరింగ్ విభాగంలో సృజన,రష్మిక ప్రవీణ్యం కనబరుచుతూ మొదటి స్థానం నిలిచి బంగారు పతాకాలను సాధించారు. కటాస్ విభాగంలో జయదేవ్, భార్గవ కృష్ణ, స్పైరింగ్ విభాగంలో దీక్షిత బాయి,దిలీప్ ప్రతిభ కనబరుచుతూ రెండవ స్థానం పొంది రజత పథకాలను గెలుపొందారు. కటాస్ విభాగంలో మహేష్, మణిరాజ్, స్పైరింగ్ విభాంలో నితిక్ష, దినేష్ చంద్ర తమ నైపుణ్యంను ప్రదర్శిస్తూ మూడవ స్థానంతో కాంస్యం పతకాన్ని కైవసం చేసుకున్నారు.విజేతలైన 15 మందికి చీఫ్ ఆర్గనైజర్, ఏఆర్ఎస్ఎంఎఎ ఫౌండర్ ఎ రవినాయక్ పథకాలను, గుర్తింపు దృవపత్రాలను అందజేసి ప్రశంసించారు. విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ఆత్మ రక్షణ క్రీడగా ప్రసిద్ధి చెందిన కరాటే లో శిక్షణ ఇస్తూ మెలుకువలు నేర్పిస్తున్న బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయిలో బహుమతులు సాధించి ఈ ప్రాంతానికి గర్వకారంగా నిలిచిన బాల బాలికలను పలువురు అభినందించారు. విద్యతో పాటు కరాటే రంగంలోను రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి ఉన్నత శిఖరాలకు చెరుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు,యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ సూచించారు. అభినందించిన వారిలో ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్, ఎంఈఓ బషీర్ అహ్మద్, బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మంగమ్మ తదితరులు ప్రశంషించారు.

## వరి అవశేషాల దహనాన్ని నివారించండి

### - మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్





**ఉప్పునుంతల సూర్య న్యూస్:** వరి పంట కోత అనంతరం కోయలను కాల్చే పద్ధతిని నివారించాలని వ్యవసాయ అధికారిగా ఉన్న ఎంఏఓ కొర్ర రమేశ్ నాయక్ రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు. వరి కోయలను కాల్చడం వలన వాయు కాలుష్యం, భూమి కాలుష్యం పెరిగి పంటభూముల సారవంతత తగ్గిపోతుందని ఆయన హెచ్చరించారు."పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలిపి దున్నితే, ఆర్గానిక్ కార్బన్ పెరుగుతుంది. దీనివల్ల భూమిలోని సూక్ష్మజీవుల శక్తి పెరిగి భూమి మరింత సారవంతం అవుతుంది" అని తెలిపారు.వరి అవశేషాలను భూమిలో కలపడం వల్ల నిల్వ నీరు నిలవడంలో, నేల ఆరోగ్యం మెరుగుపడడంలో, తదుపరి పంట దిగుబన్నులు పెరగడంలో రైతులకు పెద్ద మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులు వరి కోయలను కాల్చకుండా, భూమి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని దున్ని కలుపుకోవాలని రైతులకు సూచించారు.

## తల్లిదండ్రుల పోషణ బాధ్యత ఆ కుటుంబం వారసులదే : తాసిల్దార్ ప్రభాకర్



**ఉండవల్లి సూర్యన్యూస్:** తల్లిదండ్రుల పోషణ బాధ్యత ఆ కుటుంబంలోని వారసుల పైనే ఆధారపడి ఉన్నదని ఉండవెల్లి తాసిల్దార్ ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ. తల్లిదండ్రుల పోషణ లేక పట్టించుకోక పోతే చట్టం ప్రకారం అట్టి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. ఫిర్యాదారుడు డైరెక్ట్ ఆర్డిఓ విచారణ చేసి నెలకావాల్సిన ఖర్చు నిమిత్తము ఆ కుటుంబంలోని వారసు దగ్గర నుంచి నెలవారీగా ఇప్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్య తీసుకుంటున్నట్లు వారు తెలిపారు.14 నుంచి 18 సంవత్సరాల లోపు బాలికల వివాహాలు చట్ట విరుద్ధమని. గ్రామీణ ప్రాంతంలో ఉన్న తల్లిదండ్రులు ఆడపిల్ల భారం గా అనే ఉద్దేశంతో చిన్న వయసులోనే వివాహం చేసి ప్రయత్నం చేస్తున్నట్లు వారు తెలిపారు. అలా చేయడం చట్ట విరుద్ధం గ్రామాల్లోని అంగన్వాడీలు పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు తెలిపారు. గ్రామాల్లోను అలా బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాల్సిన బాధ్యత స్థానిక అధికారుల పైన ఉన్నదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుపతన్న మాట్లాడుతూ గ్రామాల్లోనూ తల్లిదండ్రులు పత్తి పన్నులకు ఆటోల మీద పంపడం వల్ల ఇలా దుస్కార్యంలో జరుగుతాయని. వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆస్మా కార్యదర్శులు గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ విద్యానగర్‌లో కార్తీక శోభ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని విద్యానగర్‌లో కొలువైన శ్రీ అల్లోళీ బసవన్న ఆలయం కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా అశేష భక్తజన సందోహంతో కిటకిటలాడింది. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ?ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి నేరడగం శ్రీ పశ్చిమాద్రి విరక్త మఠం పీఠాధిపతి పంచమసిద్ధ లింగస్వామి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం నుంచి నిర్వహించిన రుద్రాభిషేకంలో పాల్గొని, అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్తీక మాసం గొప్పదనాన్ని, శివారాధన విశిష్టతను భక్తులకు వివరించి, వారికి మంగళాశాసనాలు, ఆశీర్వచనాలు అందజేశారు. భక్తిభావంతో పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు శివనామ స్మరణ చేస్తూ ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రసాదాలను స్వీకరించారు. కార్తీక దీపాలు వెలిగించి, బిల్వ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు స్వామివారిని ఘనంగా సన్మానించారు. విద్యానగర్ ప్రాంతం మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో నిండిపోయింది.

## మెరుగైన రవాణా సౌకర్యం కోసమే నూతన బస్సులు ప్రారంభం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మెరుగైన రవాణా సౌకర్యం కోసమే నూతనంగా బస్సులను ప్రారంభించినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గచ్చిబౌలి, శ్రీశైలం, డీలక్స్, ఎక్స్ప్రెస్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ముందుగా ఆర్ఎం, డి ఎం, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు, ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్, డిపో మేనేజర్ సుభాషిని, అసిస్టెంట్ మేనేజర్ శ్వేత, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. కల్వకుర్తి నుండి గచ్చిబౌలి కి వెళ్లే సాఫ్ట్వేర్ ఉద్యోగులకు ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుదంటారు, ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు, ప్రయాణికుల కోసం మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లెల్ల రాములు, భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, సతీష్ కుమార్, సంతు యాదవ్, పాండురంగారెడ్డి, రామరాజు, రాకేష్ కుమార్, నాని యాదవ్, శ్రీకాంత్, దున్న సురేష్, ఆరిఫ్, జంగయ్య, వాస శేఖర్, రవి, వీరేష్, ముత్యాలు, జగదీష్, మల్లయ్య, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు ఉన్నారు.

## షూటింగ్ బాల్ క్రీడాకారులకు బహుమతులు అందించిన గద్వాల డివైఎస్ఓ కృష్ణయ్య



**మక్తల్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు, గద్వాల జిల్లా షూటింగ్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆదివారం గద్వాల ఇండోర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి అస్మిత ఖే లో ఇండియా షూటింగ్ బాల్ ఉమెన్స్ ఓపెన్ టు ఆల్ టోర్నమెంట్ లో నారాయణపేట జిల్లా మహిళలు అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి ప్రథమ స్థానం పొంది ట్రోఫీ, మెడల్స్ ను గద్వాల డివైస్ ఓ ఎం. కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, సీనియర్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్స్ కే. ప్రభాకర్ ,వీర వసంత రాయుడు చేతుల మీదుగా బహుమతులు పొందినట్లు ఉమ్మడి జిల్లా చైర్మన్ బి.గోపాలం తెలిపారు. ఈ టోర్నమెంట్ బహుమతులను సొంత ఖర్చులతో బి.గోపాలం టోర్నమెంట్అందజేశారు.ఈ పోటీలలో నారాయణపేట జిల్లా మహిళలు స్రవంతి, దివ్య, ప్రవీణ, శ్రీజ, కీర్తి, సువర్ణ, బిందు, అనూష, లక్ష్మి, నందిని ,రాధమ్మ, ప్రవళిక, దీపిక ,జోష్న ,,నవనీత, నీరజ, రాణి, వీరు గద్వాల ఏ,బి , జట్లను, వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ 5 జట్లను ఓడించి విన్నర్స్ గా నిలిచారని బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరిచారు. వీరందరూ ఈ నెల చివర్లో రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో జరుగు రాష్ట్ర స్థాయి ఖే లో ఇండియా ఉమెన్స్ షూటింగ్ బాలు పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంటులో నారాయణపేట జిల్లా కోచులుగా, పీఈటీలు ఎస్. రమేష్ కుమార్, ఆర్. స్వప్న, ఎస్. శ్రీలత వ్యవహరించారు. గెలుపొందిన మహిళలను, అందుకు కృషిచేసిన పిఈటిలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య ఉపాధ్యక్షుడు బి.గోపాలం, గద్వాల డి వై ఎస్ ఓ ఎం కృష్ణయ్య ఘనంగా సన్మానించి, అభినందించారు.

## వనపర్తి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిరంతరం కొనసాగాలి

### - రిజిస్ట్రేషన్ ఆఫీస్ భూ భారతికి అనుసంధానం చేయాలి

### - బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపణ



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ నిరంతరం దాడులు కొనసాగించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఇటీవల అవినీతి నిరోధక శాఖ అధికారులు మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు దాడులు చేసిన ప్రయోజనం ఏమీ లేదని, దాడుల్లో జరిగిన అవినీతిని ఏసీబీ అధికారులు బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వంతుకు గంతేస్తున్నట్లు రిజిస్ట్రేషన్ కార్యాలయ%శీ%పై ఎసిబి దాడులు చేయకుండా శాశ్వతంగా అవినీతి అక్రమాలను అరికట్టే విధంగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనంలో కొనసాగడం వల్ల ప్రతినిత్యం రిజిస్ట్రేషన్ ల కోసం వృద్ధులు, వికలాంగులు, కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారని ముఖ్యంగా వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయం కొత్తకోట రోడ్డు లో అద్దె భవనంలో కొనసాగుతుందని అది కూడా పై అంతస్తు లో కార్యాలయం ఉండడంవల్ల వృద్ధులు వికలాంగులు రిజిస్ట్రేషన్ ల కోసం కార్యాలయం మెట్లు ఎక్కలేక నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2020 సంవత్సరం కంటే ముందు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు భూభారతికి లింకు లేకపోవడం వల్ల గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేయబడ్డ భూముల వివరాలు ఇతర జీపీఏ, సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్, వంటి వివరాలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కనిపించడం లేదని అన్నారు. దీనివల్ల రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి లింకు డాక్యుమెంట్, తో పాటు ఇతర పత్రాలు లభించడం లేదని అన్నారు. అయినా కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తప్పని పరిస్థితుల్లో ఏదో ఒక రకంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కార్యాలయంలో మౌలిక సదుపాయాలతో పాటు... శాశ్వత భవనం కేటాయించాలని కోరారు.

## ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలం డైరీ 90 పంపిణీ

### - చేసిన కలం డైరీ సృష్టికర్త రవి ప్రకాష్ రెడ్డి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** విద్యార్థుల కోసం ఏదైనా చేయాలని ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు అమెరికాలో స్థిరపడిన పుట్టిన దేశానికి సేవ చేయాలని ఆలోచన దృక్పథం మొదలైంది ఈ డైరీ గ్రామీణ విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్ పై ఒకచక్కని సాధనం అందించాలనే ఆలోచనతో గత సంవత్సరం వేసవి సెలవులలో అనేక విద్యావేత్తలతో, ఉపాధ్యాయులతో మాట్లాడి, ఆఖరుగా విద్యార్థికి ఒక డైరీ అందించాలని భావించి. ఆ డైరీ లో పొందుపరిచే అంశాలు విద్యార్థికి కేవలం కెరీర్ పరంగా కౌన్సిలింగ్ కన్నా, అది వ్యక్తిత్వ వికాసానికి పనికివచ్చే సాధనంగా ఉండాలని నిర్ణయించి చక్కని వ్యక్తిత్వం, జీవన విలువలు ఉంటె, తనకు నచ్చే పనిని నిర్ణయించుకోవడం, సాధించడం సులభమౌతుందని ఆలోచన. ఆ ఆలోచనతో రూపుదిద్దుకున్నదే "కలాం విద్యార్థి ప్రతి దిన కార్యాచరణ డైరీ".విద్యార్థి కార్యాచరణ డైరీ ఒక అద్భుత సాధనం. సరిగ్గా ఉపయోగిస్తే అద్భుత ఫలితాలు రాబట్టవచ్చు. విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం దీనివల్ల సాధ్యం. విద్య యొక్క ప్రయోజనం నెరవేరుతుంది. సమన్వయకర్త మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలు కూడిన విద్యను మరియు క్రమశిక్షణ విద్యను పెంపొందిస్తుంది. విద్యార్థులకు చిన్నతనం నుండి కొత్త ఆలోచనలపై సృష్టించాలంటే ఏదో ఒక దానిపైన ఆశ పెట్టాలి. విద్యార్థులకు లక్ష్యం పైన ఏర్పాటు చేసుకొని ఆ డైరీలో రాసుకుంటే రోజువారిగా చూసుకోవడానికి అవకాశం ఉంటుంది ఆరవ తరగతి విద్యార్థికి ఈ డైరీ ఇస్తే ఐదు సంవత్సరాలు విద్యార్థి రాస్తాడు ఆ విద్యార్థి మార్పు ఏ విధంగా ఉంటుందో తెలుస్తుంది అని ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చాలా ఈ డైరీ పనిని సక్రమంగా నిర్వహిస్తున్నామా లేదా చూసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈరోజు ఏదైనా తప్పు చేశామా ఈ డైరీలో రాసుకుంటారు. ఈ తప్పు మళ్ళీ చెయ్యొద్దు అని ఒక సూచనప్రాయంగా ఈ డైరీ చెప్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేష్, అశోక్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ తో కొల్లాపూర్ నియోజక వర్గ మత్స్యకారుల భేటీ.

**కొల్లాపూర్ లో జరిగే మత్స్యకార దినోత్సవ సభకు ఆహ్వానం.**

**ఎంపీని శాలువాతో సన్మానించిన సన్మానించిన డాక్టర్. పగిడాల శ్రీనివాస్**





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ని సోమవారం వారి నివాసంలో ప్రజా వైద్యుడు డా.పగిడాల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 21-11-2025 శుక్రవారం రోజున కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో జరగబోయే ప్రపంచ మత్స్యకార దినోత్సవం భారీ బహిరంగ సభకు ఎంపీ ఈటల రాజేందర్ ని ఆహ్వానించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మత్స్యకార సమాజానికి ప్రోత్సాహం అందించాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపీ కొల్లాపూర్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు పాల్గొని ఈటలను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.కార్యక్రమంలో ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి భయ్యా వెంకటస్వామి, సింగిల్ విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, పెద్దకొత్తపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షుడు గడ్డికోపుల ఎల్లయ్య, జిల్లా మత్స్యకార నాయకులు భాష మోని సైదులు, గట్టు ఆంజనేయులు, పసుపుల మల్లయ్య, పుట్ట ఆంజనేయులు, అనుకలి విష్ణు, బాల నారాయణ, శివమణి, కుల పెద్దలు, సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ మత్స్యకార సంఘాల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## జిల్లా పి.డి.ఎస్.యు 3వ మహాసభలను జయప్రదం చేయండి




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నవంబర్ 22,23 తేదీలలో జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ " నాగేష్ నాయక్ పిలుపునిచ్చారు జిల్లా కేంద్రంలోనీ,భగత్ సింగ్ భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగేష్ నాయక్ మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందరికీ ఉచితమైన నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వాలు ఆ బాధ్యత నుండి క్రమంగా తప్పుకుంటున్న పరిస్థితి ఉందన్నారు గత ప్రభుత్వం మొదలుకుని నేటి ప్రభుత్వం వరకు ప్రభుత్వ విద్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. అందరికి కామన్ విద్య అందించాలని డిమాండ్ చేస్తున్నదన్నారు ఈ తరుణంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా (పి.డి.ఎస్ యు ) 3వ మహాసభలను నవంబర్ 22,23 తేదీలలో నిర్వహించే మహా సభలను విజయవంతం చేయాలన్నారు పిడి ఎస్ యూ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. సాయి కుమార్ , ఉపాధ్యక్షులు ఎం. కాలేశ్వర్ , సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్, పి.డి.ఎస్.యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. రాము, మాస్ లైన్ మండల కార్యదర్శి బి.నరసింహ,పి.డి. ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్,జిల్లా కోశాధికారి మహేష్,జిల్లా నాయకులు సురేష్,పరశురాం, మైపాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతన్నలకు కపాస్ కష్టం



**కృష్ణ సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ రైతులకు శాపంగా మారిందని కున్ని గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు భీమ్ ఆరోపించారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి రైతన్నలకు సీజన్ ప్రారంభం నుంచి సమస్యలు వెంటాడుతున్నాయని సకాలంలో వర్షాలు కురవక, ఆ తర్వాత అధిక వర్షాలు రావడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అన్నింటిని అధిగమించి చేతికి వచ్చిన అర కొర పంటను అమ్మలంటే సీసీఐ తెచ్చిన కపాస్ యాప్ రైతన్నలను ఆందోళన గురిచేస్తుందని వాపోయారు. సరైన సమయానికి స్లాట్ బుకింగ్ కాకపోవడం, ఒకవేళ బుక్ అయినా కేవలం ఎకరానికి ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం పట్ల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా రైతన్నలకు కపాస్ కిషన్ యాప్ పై పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల స్లాట్ బుకింగ్ చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. దీనికితోడు ఒకవైపు ఓటిపి మొరాయింపుతో, మరోపక్క పత్తి జిన్నింగ్ మిల్లులు సమ్మె చేస్తున్న సందర్భంగా రైతులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని ఏమాత్రం ఉన్న రైతులకు ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ యువ నాయకులు డిమాండ్ చేశారు.

# హెచ్.ఐ.వి.పై అవగాహనే ఆయుధం. రామకృష్ణ

**- వై.ఆర్.జీ. కేర్ ఆధ్వర్యంలో లోకల్ బాడీ ఆరోగ్య అవగాహన సమావేశం**



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలంలోని గ్రామాలలో వై.ఆర్.జీ. కేర్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఆరోగ్య అవగాహన సమావేశం జరిగింది. ఋతు మార్పులతో వచ్చే వ్యాధులు, హెచ్.ఐ.వి, టీబీ మొదలైన అంశాలపై గ్రామస్తులకు వివరణాత్మకంగా సూచనలు అందించారు.సంస్థ పర్యవేక్షకుడు రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందే పరిస్థితుల్లో ప్రజలు తీసుకోవాల్సిన పరిశుభ్రతా చర్యలను వివరించారు. పదినిమిది ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు హెచ్.ఐ.వి. పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన సూచించారు. హెచ్.ఐ.వి. పట్ల ప్రజల్లో ఉండే అపోహలను తొలగిస్తూ ఈ వ్యాధి ఉన్న వ్యక్తులపై వివక్ష చూపడం చట్టపరంగా నేరం. హస్తదానం, ఆహారం పంచుకోవడం, కౌగిలింతలు వంటి కారణాలతో వ్యాధి వ్యాప్తి చెందదు అని చెప్పారు.హెచ్.ఐ.వి. సంక్రమించే మార్గాలు, నిరోధం, సమయానికి వైద్యపరీక్షల ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా వనరుల ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, లింక్ వర్కర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి నాగేషం, ఆశా కార్యకర్తలు రాణి, రేణుక, నీలమ్మ, బలిశ్వరమ్మ, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఖాజాభి, అంజనమ్మ, సహాయక ఆరోగ్య కార్యకర్త దేవకి, మహిళా సంఘ నాయకురాలు కల్పనా, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.సమావేశం ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యాన్ని రేకెత్తించడంలో విశేష ఫలితాలు అందించింది.

## పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న వాహనాలపై కేసులు నమోదు టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మెరకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులువాహనాల తనిఖీలు నిర్వహించగా దామరగిద్ద మండలం కాన్కుర్తి నుండి నారాయణపేట మీదుగా ఉట్కూరులో పత్తి తీయడానికి వెళ్తున్న కూలీలు పరిమితికి మించి ప్రమాదకరంగా, పెద్ద సంఖ్యలో ఒక్కొక వాహనంలో 40 నుండి 50 మంది వరకు ప్రయాణిస్తున్న మూడు వాహనాలను పట్టుకుని కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గూడ్స్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, అనుకోకుండా వాహనాలు ప్రమాదానికి గురైతే పోయేది మీ ప్రాణాలేనని ఇది మీ ప్రాణాలకు పొంచి ఉన్న ప్రమాదమని ప్రతి ఒక్కరు గ్రహించాలని అన్నారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ఎవ్వరూ బాధ్యులని ముఖ్యంగా పెద్దలు మీ పిల్లల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వాహనాలలో తగిన పరిమితిలో ప్రయాణించాలని, అధిక మొత్తంలో కూలీలు ప్రయాణించడం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కఠినమైన హెచ్చరికలు జారీ చేసి, రూల్స్‌ను పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా వారి ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని మళ్లీ ఇలాంటి కేసులు పునరావృత్తం అయితే వాహనాలను సీజ్ చేసి ఆర్టీఓ కు రాయడం జరుగుతుందని హెచ్చరించారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్నా మూడు వాహనాలపై 03 కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు, డ్రైవర్లు ప్రయాణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి2 గాయత్రి, నారాయణపేట టౌన్ పోలీసులు ఏ ఎస్సై అంజనే యులు పిసి లు సంతోష్, నరసింహ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జి సాయి మనోజ్




**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనినారాయణపేట ప్రిన్సిపాల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జి బి. సాయి మనోజ్ అన్నారు. సోమవారం అంబేద్కర్ భవన్‌లో మైంటెనెన్సు,వెల్ఫేర్ ఆఫ్ ద పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ పైన విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సు లో జడ్జి బి. సాయి మనోజ్ మాట్లాడుతూ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ సీనియర్ సిటిజన్స్ తమ హక్కులను తెలుసుకోవాలని మరియు అవసరమైనప్పుడు సహాయం తీసుకోవడం, పెద్దలు ఇంట్లో ఉన్న చిన్నవాళ్లకి గౌరవంగా ఎలా జీవించాలో తెలియచేయలి అన్నారు కుటుంబ బాధ్యత, గౌరవం మరియు సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు ఉన్నాయి అని అన్నారు. మరియు వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక ఆసుపత్రి సౌకర్యాలు, వృద్ధాప్య సంరక్షణతో వైద్య సహాయం అందించాలి. తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 అనేది భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ %ł16% ద్వారా ప్రారంభించబడిన ఒక చట్టం, ఇది తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమం కోసం మరింత ప్రభావవంతమైన ఏర్పాటును అందిస్తుంది. ఓల్డే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన ,న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మిపతి గౌడ్ శరణప్ప, డి.నర్సిములు,బి. కృష్ణయ్య గౌడ్ పీ.ఎల్.విస్ పాలుగొన్నారు.


## వయో వృద్ధుల చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి : అదనపు కలెక్టర్



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** వయో వృద్ధుల చట్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్, శ్రీను అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో అధికారులకు సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ 60 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజనులకు కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై గ్రామ స్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వృద్ధులను పట్టించుకోకుండా, నిర్లక్ష్యం చేస్తే ఆర్డీఓ కు ఫిర్యాదు చేయవచ్చని, అలా ఫిర్యాదు చేసిన మూడు నెలల్లో ఆయా వృద్ధులకు న్యాయం జరుగుతుందని వారు భరోసా ఇచ్చారు. దూర ప్రాంతాలకు చెందిన వృద్ధులు జిల్లా కేంద్రానికి వచ్చే అవసరం లేదని ఎల్డర్ లైన్ 14567 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమస్యలను చెప్పినా వారి ఫిర్యాదు ను పరిగణ లోకి తీసుకుంటారన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని వారు ఒకవేళ తల్లిదండ్రి ఆస్తి గానీ, భూమి గాని అనుభవిస్తుంటే వారి ఆస్తి.భూమి హక్కులను రద్దు చేసి తిరిగి వృద్ధులైన తల్లిదండ్రుల పేరిట మళ్ళీ రిజిస్ట్రేషన్ చేయించే అధికారం కలెక్టర్ కు ఉంటుందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ యాక్ట్ పై మారుమూల ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. అలాగే మంగళ వారం డ్రగ్స్ నిషేధం పై విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ చేయాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ ప్రతిజ్ఞ చేసి ఫోటోలు పంపించాలని డీడబ్ల్యూ వో కార్యాలయ ఉద్యోగి సాయి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో అదరగొట్టిన పెద్దకొత్తపల్లి జెడ్పీ హెచ్ ఎస్ విద్యార్థి శేఖర్.

**అభినందించిన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, పిడి బాలసుబ్రమణ్యం.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** 69వ ఎస్.జి.ఎఫ్. పాఠశాల క్రీడల సమాఖ్య ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అండర్-17 బాల, బాలికల అథ్లెటిక్స్ పోటీలలో పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి టి. శేఖర్ అద్భుత ప్రతిభతో రాణించాడు. అథ్లెటిక్స్ విభాగంలో తన ప్రతిభను ప్రదర్శిస్తూ జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించిన శేఖర్, రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తూ పాఠశాలకి గర్వకారణంగా నిలిచాడు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శేఖర్‌ను అభినందిస్తూ అతడు సాధించిన విజయాన్ని ప్రశంసించారు. మండల విద్యాశాఖ అధికారి కే. శ్రీనివాసరెడ్డి శేఖర్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, మరింత ఉన్నత స్థాయిలో కూడా ఇలాగే మెరిసి మండలానికి, జిల్లాకు నైతిక గౌరవం తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కూడా శేఖర్ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన భవిష్యత్తు క్రీడా ప్రయాణం మరింత శోభాయమానంగా ఉండాలని ఆకాంక్షించారు. శేఖర్ కృషి, పట్టుదల, శిక్షణ పట్ల నిబద్ధత యువతకు ఆదర్శమని వారు పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం శేఖర్‌కు కొత్త అవకాశాల బాటలు తెరచినట్లుగా భావిస్తున్నారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా శేఖర్ మెరిసి మరిన్ని విజయాలు సాధిస్తాడని పాఠశాల సిబ్బంది నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## కురుమూర్తి స్వామి ఆభరణాల అప్పగింత



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో సోమవారం మధ్యాహ్నం శ్రీ కురుమూర్తి స్వామి ఆభరణాలను పోలీసు బందోబస్తు మధ్య ఆలయ నిర్వాహకులు ఆత్మకూరు పట్టణంలోని ఎస్బీఐ బ్యాంకు దగ్గరకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్‌కు ఆభరణాలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి స్వామి ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ ,పాలకమండలి సభ్యులు భారతమ్మ, భాస్కరాచారి ,బాదం వెంకటేశ్వర్లు, చిన్నచింతకుంట ఎస్సై ఓబుల్ రెడ్డి , పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ వెహికల్ పార్కింగ్ చేయు ప్రదేశంలో 40 సంవత్సరాల గుర్తుతెలియని మగ మనిషి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని ఎవరైనా గుర్తుపట్టగలిగితే గద్వాల టౌన్ ఎస్సై నెంబర్ 8712670297. ను సంప్రదించాలని కోరారు.

## నూతన పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల పరిధిలోని తిప్పడం పల్లి గ్రామంలో సోమవారం ఉదయం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా మంజూరైన అదనపు గదుల భవన నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు మాజీ ఎంపిటిసి సుచరితమ్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతా పెంచుతుంది జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పదోన్నతి విధుల పట్ల ఉత్సాహాన్ని పెంచడం తో పాటు విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ నూతనంగా పదోన్నతి పొందిన ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ కి పట్టీలు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఉత్సాహంతో పాటు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని భవిష్యత్ లోనూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హూల్ హాక్, అల్గొన్నారు.

## పత్తి రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలనీ ప్రజావాణిలో పిర్యాదు

### - సామాజిక కార్యకర్త నర్సింహ



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం పత్తి రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించి ఆదుకొనుటకు ప్రభుత్వం దృష్టికి పత్తి రైతుల సమస్యను తీసుకొని పోవాలని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కి సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు అధిక వర్షాల కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.ఎకరాకు 45 వేల నుండి 50 వేలు పెట్టుబడి పెట్టారు అని చెప్పారు.పంట దిగుబడి తగ్గింది కావున పత్తి అమ్మితే పెట్టుబడి కూడా రాలేదు అని వివరించారు. సీసీఐ వారు తేమ,నాణ్యత పేరుతో రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు.తేమ శాతం 20 ఉన్న పత్తిని కూడా మద్దతు కొనే విధంగా చూడాలని అభ్యర్థించారు.ఏడు క్వింటాళ్ల పరిమితి నిబంధన ఎత్తివేసి ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి సీసీఐ ద్వారా కొనుటకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.పత్తి కొనుగోలు వెంటనే సీసీఐ ద్వారా చేపట్టే విధంగా ప్రభుత్వాలకు తెలుపాలని కోరారు.

## వృద్ధాప్య, వికలాంగ పెన్షన్ల జాప్యం పై విచారణ

### - మానవ హక్కుల కౌన్సిల్ ఫిర్యాదుకు స్పందించిన అధికారులు



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామ పంచాయతీలో బి.పి.ఎం మురళి గారి పై వచ్చిన ఫిర్యాదులపై మండల ఎంపీడీవో ఎడ్ల వరుణ్ తేజ్ గారి ఆదేశాల మేరకు అధికారిక విచారణ నిర్వహించారు. ఈ విచారణలో ఎంపీఓడీ వెంకటేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి చంద్రు, మాజీ సర్పంచ్ కే. ఎల్లయ్య, గ్రామ పెద్దలు నారంరెడ్డి, పొన్నగంటి శంకర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో బి.పి.ఎం మురళి వృద్ధాప్య మరియు వికలాంగ పెన్షన్లను సకాలంలో చెల్లించకపోవడం, లబ్ధిదారులను తన ఇంటికి పిలిపించడం వంటి ఆరోపణలపై వచ్చాయి.ఈ నేపథ్యంతో గ్రామానికి వచ్చిన ఎంపీడీవో వరుణ్ తేజ్ గారు ప్రత్యక్ష విచారణ చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవని మురళి గారిని కఠినంగా హెచ్చరించారు. దీనిపై మురళి గారు మరోసారి ఇలాంటి తప్పులు చేయబోమని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మొగిలి చంద్రు గారు మాట్లాడుతూ వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లు ప్రజల జీవితాల్లో అత్యంత కీలకమని, లబ్ధిదారులను ఇంటికి పిలిపించడం కేవలం విధుల ఉల్లంఘనే కాక మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు అధికారులు ఇంటి వద్దకు రావాల్సి రావడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చివరగా, విచారణకు వెంటనే స్పందించిన మండల ఎంపీడీవో వరుణ్ తేజ్ గారికి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి గారికి అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉమామహేశ్వర క్షేత్రానికి అగ్నిమాపక పరికరాల అందజేత



**వంగూరు సూర్యన్యూస్:** ఉమామహేశ్వర పుణ్యక్షేత్రానికి సోమవారం అగ్నిమాపక పరికరాలను బహుకరించడం జరిగింది. ఉమామహేశ్వర పుణ్యక్షేత్రానికి ఫైర్ సేఫ్టీ లేనందున యతి ఫైర్ సేఫ్టీ ఇంజనీర్స్ కర్మన్ ఘాట్ హైదరాబాద్ యాజమాన్యం మండల పరిధిలోని నిజాంబాద్ గ్రామానికి చెందిన ఖానాపురం హర్షిత భాస్కర్ కుమారుడి పుట్టినరోజును పురస్కరించుకొని అగ్నిమాపక పరికరాలను దేవస్థాన ఈవోకు అందజేయడం జరిగింది.

## పేద వైద్య విద్యార్థికి మాజి మంత్రి నిరంజన్ రెడ్డి అండ ఎంబీబీఎస్ పుస్తకాలకు తన వంతు చేయూత



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** ఎంబీబీఎస్ సీటు వచ్చినా కుటుంబ పరిస్థితి కారణంగా పుస్తకాలు కొనలేక ఇబ్బందులు పడుతున్న పేద వైద్య విద్యార్థికి మాజి మంత్రి నిరంజన్ రెడ్డి అండగా నిలిచారు.వనపర్తి జిల్లా రాజాపేటకు చెందిన గుడిసె లక్ష్మణ కుమారుడు మోహన్ కుమార్ ఇటీవల నీట్ పరీక్షల్లో జయశంకర్ భూపాలపల్లి లో ఎంబీబిఎస్ సాధించాడు.ఈ సందర్భంగా మోహన్ కుమార్ ను నిరంజన్ రెడ్డి అభినందించి, సన్మానించారు.మోహన్ కుమార్ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని పుస్తకాలకు అవసరమైన తన వంతు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా తండ్రి లక్ష్మణ నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే.

**అచ్చంపేట సూర్య న్యూస్ :** బల్మూర్ మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు గిరివర్ధన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, డి సి సి కార్యదర్శి కషన్న యాదవ్, మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్, తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్ మైలారం, ఉపాధ్యక్షులు మషన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, వంశీ యువసేన అధ్యక్షుడు బిజ్జల రవీందర్, ఎస్టి సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉమామహేశ్వర డైరెక్టర్ సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, శ్రీను మహేశ్,కుర్మయ్య,గంగపుత్ర నరసింహ, వ్యవసాయ అధికారులు నరేష్,పవన్, మహిళా సమాఖ్య నాయకురాలు మంగమ్మ, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అరుణమ్మకు శుభాకాంక్షలు తెలిపిన భాజపా సీనియర్ నాయకులు

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించిన సందర్భంగా భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు 2025పై జాయింట్ పార్లమెంటరీ కమిటీలో అరుణమ్మ సభ్యురాలిగా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర%-%రాష్ట్ర మంత్రులు 30 రోజులు నిర్బంధంలో ఉన్నచో పదవుల నుంచి తొలగించే నిబంధనలను ప్రతిపాదించడం అని వివరించారు జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు 2025, యూనియన్ టెర్రిటరీస్ (సవరణ) బిల్లు 2025 వంటి మూడు కీలక బిల్లులను పరిశీలించే అవకాశం ఉందని తెలిపారు. అంతకుముందు వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు 2024పై జేపిసి సభ్యురాలిగా అరుణ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

## దేశ రాజధానిలో దళితుల ఆత్మగౌరవ గర్జన. పెద్దకొత్తపల్లి మండల ఎమ్మార్పీఎస్ నాయకుల హాజరు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ ఆగ్రహావేశాలతో, నినాదాలతో ప్రతిధ్వనించింది. సమానత్వం, న్యాయం, రాజ్యాంగ హక్కుల సాధన కోసం వేలాది మంది దళితులు ఢిల్లీలో గళమెత్తిన ఈ నిరసన కార్యక్రమానికి పెద్దకొత్తపల్లి ప్రాంతం నుంచి మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు విశేషంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి నుండి ప్రత్యేకంగా ఢిల్లీకి చేరుకున్న నాయకులు రాజమౌళి మాదిగ, కడ్తాల అర్జున్ మాదిగ, బొల్లె రామకృష్ణ మాదిగ పాల్గొని దళితుల హక్కుల కోసం తమ మద్దతు ప్రకటించారు. జంతర్ మంతర్ వద్ద ర్యాలీ చేపట్టిన నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమానికి ఉత్సాహాన్ని నింపారు.నాయకులు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు, వివక్షను ఇక మరింత సహించం. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను పాదం మీద నిలబెట్టాలంటే మనమందరం ఏకమవ్వాలి అని హితవు పలికారు. దేశవ్యాప్తంగా దళితులకు రక్షణ కల్పించేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జంతర్ మంతర్ ప్రాంగణం దళిత ఉద్యమ నినాదాలతో మార్మోగగా, పెద్దకొత్తపల్లి నాయకుల పాల్గొనడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. హక్కుల సాధన కోసం ఇలాంటి పోరాటాలు కొనసాగుతాయంటూ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చెల్లెపాటి రాజమౌళి, కడ్తాలా అర్జున్, బొల్లె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడికి సన్మానం



**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్న ఈశ్వరి నాగార్జునకి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు నాగార్జున క్లస్టర్ పరిధిలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని, సంఘం తరపున పూర్తి సహకారం ఉంటందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నర్సిరెడ్డి మండల అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి రాకేష్ నరసింహ, ఆంజనేయులు,రాజ్ గోపాల్, శంకరయ్య, వెంకటయ్య, రాజాంజ నేయులు, రాము గౌడ్, రవీందర్ రెడ్డి,మదన్,శివరాజ్,రాము,నరసింహ, భాస్కర్ నాయక్ ,ధనసింగ్,శివజ్యోతి,పావని,గీత,బిందు,మానస తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు: తక్షణమే సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలని అయిజ కమిషనర్‌కు వినతి



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ఎక్స్ రోడ్డు, బ్రైట్ స్టార్ స్కూల్ పక్కన గల కాలనీవాసులు డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు మాట్లాడుతూ, తమ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలు సరిగా లేకపోవడం, ఉన్న కాలువలు పూడిక తీయకపోవడం వంటి సమస్యల కారణంగా మురుగునీరు నిత్యం నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, మురుగు నీరు పోయే మార్గం లేక ఇంటి ముందు నిలిచిపోవడం వలన తీవ్ర దుర్గంధం వస్తుందని మురికి నీటితో అనేక రకాల రోగాలు ప్రబలే అవకాశం ఉందని వారు భయాందోళన వ్యక్తం చేశారు. రోజువారి డ్రైనేజీ సమస్యలతో తీవ్రంగా బాధపడుతున్నాము. ఇంటి ముందర నీరు నిలిచిపోవడం వలన దోమలు పెరిగి అనారోగ్యాలు పాలవుతున్నాము. దయచేసి మున్సిపల్ అధికారులు మా సమస్యను పరిష్కరించాలి అని కాలనీవాసులు కమిషనర్‌ను కోరారు. తక్షణమే తమ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, సీసీ రోడ్లను మంజూరు చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ ని తమ వినతి పత్రంలో వేడుకున్నారు. ఈ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## వృద్ధుల సంక్షేమ చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన సదస్సు



**ఐజ సూర్య న్యూస్ :** తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమం మరియు పోషణ చట్టం–2007 అలాగే బాల్య వివాహాల నిరోధక చట్టం–2006 పై అవగాహన కల్పించేందుకు అయిజ మండల స్థాయిలో ఒక ముఖ్యమైన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సును అయిజ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ అధికారులకు ఈ రెండు చట్టాల గురించి సమగ్రంగా వివరించారు.ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ, తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంరక్షణ బాధ్యత పూర్తిగా వారి పిల్లలపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఒకవేళ పిల్లలు వారి తల్లిదండ్రులను లేదా వయోవృద్ధులను పట్టించుకోకుండా, వారి పోషణ బాధ్యత నుంచి తప్పించుకుంటే, అప్పుడు తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల సంక్షేమం మరియు పోషణ చట్టం 2007 ద్వారా వారి హక్కులను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. వయోవృద్ధులకు సంబంధించిన హెల్ప్‌లైన్ నెంబర్ 14567 గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ టీచర్లు మరియు పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. అలాగే, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరిస్తూ, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉంటుందని అధికారులు నొక్కి చెప్పారు. బాల్య వివాహాలు జరిగితే చట్ట ప్రకారం అందుకు బాధ్యులు అయిన వారందరి పై చర్యలు తీసుకుంటాము అని అన్నారు వారిలో పెళ్లి జరిపించిన పెద్దలు, పురోహితులు, హాజరైన బంధువులు, నిర్వహణకు అనుమతి ఇచ్చిన పెళ్లి మండపం యజమాని, బాజా భజంత్రీలు వీరందరిపై చర్యలు తీసుకుంటాము అని అన్నారు. వీరందరిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల్య వివాహాలను నిరోధించడంలో అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ

### - నాణ్యమైన భోజనాన్ని అందించాలి భోజన రికార్డులను పరిశీలించిన ఎమ్మార్వో నరేందర్





**ధరూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో నరేందర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. భోజనానికి సంబంధించినటువంటి పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్ నర్సింలకు తెలియజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాలన్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు.భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యత తో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను విద్యార్థుల బోధన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలన్నారు. వేసవికాలం కాబట్టి పిల్లలకు స్నానానికి వేడి నీళ్లు ఇస్తున్నారా అని తెలుసుకున్నారు.

## 14వ వార్షికోత్సవ శోభ యాత్రలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

### - అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు. శ్రీ రాజ్ దేశ్ పాండే







**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం 14వ ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజాము నుంచి అయ్యప్ప స్వామికి అష్టాభిషేకాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఉత్సవ విగ్రహాన్నితో పట్టణ పురవీధుల గుండా అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద అయ్యప్ప స్వాములు ఎరిమేలిలో రంగులు పూసుకుని పేటైతుళ్ళి ఎలా ఆడుతారో.... అదేవిధంగా నే స్థానిక సుభాష్ చౌరస్తా లో అయ్యప్ప స్వాములు పేటైతుళ్ళి రంగులతో ఆడి అనంతరం బీచుపల్లి కృష్ణానదిలో అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహానికి పంబ స్నానం చేయించి అభిషేకాలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంకాలం అయ్యప్పస్వామి ప్రత్యేక పూజలు చేశారు. పడిపూజ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు శ్రీ రాజ్ దేశ్ పాండే తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా విజయవంతం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదం. అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ సభ్యులు. ఈశ్వర్ స్వామి. శ్రీనివాసులు స్వామి. ప్రదీప్ గౌడ్ స్వామి. శ్రీనివాస్ గౌడ్ స్వామి. హనుమంత్ రెడ్డి స్వామి. బాలవర్ధన్ స్వామి. వీర బొజ్జ స్వామి. బుజ్జి స్వామి. మధు స్వామి. ఎల్లయ్య స్వామి. వెంకట రాములు స్వామి.శాంతన స్వామి. ఎల్లారెడ్డి స్వామి. మరియు పెబ్బేర్ అయ్యప్ప కన్నె స్వాములు గురు స్వాములు పాల్గొన్నారు.

## తల్లితండ్రులు మరియు వయోవృద్ధులు పోషణ సంక్షేమ చట్టం 2007 పై అవగాహన సదస్సు



**అలంపూర్ సూర్య న్యూస్ :** సోమవారం మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండలంలో లోని ఇటిక్యాల, ఎర్రవల్లి, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మరియు అంగన్వాడీ టీచర్స్ కు తల్లితండ్రులకు వయోవృద్ధుల చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జోగులాంబ గద్వాల్ జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది కానీ పిల్లల మీద ప్రేమ వల్ల కుటుంబ ప్రతిష్ట దిగజారుతుందన్న భయం వల్ల కేసు లావాదేవీలను నడిపేందుకు ఎంతో కాలాన్ని డబ్బును వెచ్చించవలసి రావడం వంటి కారణాలతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలపై ఈ రకమైన కేసులను వేయడం లేదు అందుకే పెద్దవారికి అవసరమైన పోషణ సంరక్షణ విషయాలలో సులభమైన వేగవంతమైన న్యాయ సహాయాన్ని అందించేందుకు న్యాయస్థానాలతో సంబంధం లేని ప్రత్యేక చట్టం తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 తీసుకురావడం జరిగింది. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉంది దీనిని కూడా ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు.కాబట్టి గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరుకు ఈ యొక్క చట్టాన్ని ఈ యొక్క చట్ట నియమాలు ప్రతి ఒక్కరికి తెలియజేయాలి కాబట్టి గ్రామంలో కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు గ్రామంలో ఉండే వయోవృద్ధులు మరియు తల్లితండ్రులకు చట్టాలు చెరవేయాలని చెప్పడం జరిగింది. అలాగే బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా చిన్న వయస్సులో అనగా అమ్మాయికి 18సం, అబ్బాయికి 21సం, నిండక ముందే ఎవరైనా పెళ్లి చేసినట్లయితే లేదా చేయాలని చూసినా 1098 సమాచారం ఇవ్వాలని చెప్పడం జరిగింది. కాబట్టి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి, ఇటిక్యాల తహసీల్దార్ నరేష్, బద్రప్ప, ఎంపీడీఓ అజర్ మొహినిద్దీన్, ఎంపీఓ సునీల్, ఎంఇఓ అమీర్ పాషా, మెడికల్ ఆఫీసర్ శరణ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ జయమ్మ, పరమేశ్వరి, సిహెచ్ఎల్ సూపర్వైజర్ నవీన్, కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించండి

### ప్రజా వాణిలో వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే. మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తిప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే. మేఘా రెడ్డిలు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఒసి ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణి సహ సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇంచార్జి మంత్రి నుండి వచ్చే దరఖాస్తులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 31 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి, నేటిప్రజావాణిలో 48 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** రాష్ట్ర, జిల్లా, స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రజావాణి మీటింగ్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 48అర్జీలు అందాయి, జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం తో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటివరకు ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు కార్యాలయాల స్థాయిలో పరిష్కరించలేని దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరిగా చేయాలని, పరిశీలన అనంతరం ఆన్‌లైన్ ప్రజావాణి పోర్టల్ ద్వారా దరఖాస్తుదారులకు స్పష్టమైన మరియు పారదర్శకమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. తమ పరిధిలో పరిష్కరించలేని సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుదారుకు స్పష్టమైన వివరణ రూపంలో పంపించాలని అధికారులు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రజావాణికి 22 ఫిర్యాదులు.




**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ప్రజావాణి కి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు సోదరా భావంతో మెలగాలి: మద్దూరు ఎస్సై విజయ్ కుమార్.



**మద్దూరు సూర్య న్యూస్ :** ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు గ్రామలలో శాంతి భద్రతల పరిస్థితులను సమీక్షించడం, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కల్పించరు, మత్తు పదార్థాల నివారణ లక్ష్యంగా మద్దూరు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. గ్రామంలో ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ వారి స్థితిగతులు, స్థానిక సమస్యలు, భద్రతా అంశాలు తెలుసుకున్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలు, అక్రమాలు, బెదిరింపులు, చర్యలు గమనించిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజలంతా కలిసి మెలిసి సోదరా భావంతో మెలగాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరికైనా ఒత్తిడి, బెదిరింపులు, ప్రలోభాలు ఎదురైతే వెంటనే పోలీస్ శాఖను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. గ్రామంలో సామరస్య వాతావరణం, పరస్పర గౌరవం, చట్టపరమైన అవగాహనపై సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు సమస్యలుంటే పై అధికారులతో చర్చించి పరిష్కరించడం జరుగుతుంది అని తెలిపారు లి. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ మహా భాగ్యం : అయ్యప్ప మాలధారణ చేపట్టిన కాకర్ల



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** కార్తీక మాసంలో శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ చేపట్టడం ఎంతో ఉన్న సార్థకమని మహా బాగ్యమని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య అన్నారు సోమవారం మోత్కపల్లి బల భీమా సేన స్వామి ఆలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కాకర్ల భీమయ్య 29వ పాదం పూజారి భీమాచార్య శ్రీనివా సాచారి చేతుల మీదుగా అయ్యప్ప దీక్షను చేపట్టారు అంతకుముందు దేవాల యంలో స్వామివారికి అభిషేకము అలంకరణ చేపట్టి మంగళహారతి నిర్వహించారు .అనంతరం పూజారి శ్రీనివాసాచారి కాకర్ల భీమయ్యకు అయ్యప్ప మాల ధారణ చేశారు ఈ సందర్భం గా 29వ పాదం కాకర్ల భీమయ్య మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప మాల దీక్ష చేపట్టడం ఎంతో పుణ్యసార్థకమని ఆయన అన్నారు ఈ మాసంలో మాల ధరించడం మనసుకు ఎంతో సంతోషకరంగా ఉంటుందని ఆయన అన్నారు అంతేకా కుండా అయ్యప్ప మాల వేసుకున్న ప్రతి స్వామి నియ మనిష్టలతో అయ్యప్పను పూజిస్తే ఎన్నో జన్మల పుణ్య సర్ధకమని ఆయన అన్నారు అయ్యప్ప మాల వేసుకున్న స్వాములు ప్రతినిత్యం అయ్యప్పను స్మరిస్తూ పూజలు చేయడం తో అయ్యప్ప అనుగ్రహం వారిపై ఉంటుందని ఆయన అన్నారు అయ్యప్ప మాల వేసుకోవాలంటే ఎన్నో పూర్వజన్మల అనుగ్రహం ఉండాలని ఆయన అన్నారు మకర సంక్రాంతి రోజున అయ్యప్పను దర్శించుకుని నియాభిషేకం చేయడం ఎంతో పుణ్యా సార్థకమని ఆయన అన్నారు అయ్యప్ప మాల దీక్షలు ప్రతినిత్యం అయ్యప్పను స్మరించు కుంటూ పూజలు చేయడం ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఈ నెల 21న జరగబోయే భారీ బహిరంగ సభకు హాజరు కావాలని కోరుతూ సోమవారం మంత్రి.జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ యెక్క భారీ బహిరంగ సభకు హాజరు కావలసిందిగా కోరారు.వారితో పాటు భయ్యా వెంకటస్వామి, ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి.పెబ్బేటి కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్.గడ్డికోపుల ఎల్లయ్య,పెద్దకొత్తపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షుడు. భాషమోని సైదులు, నాగర్‌కర్నూల్ జిల్లా మత్స్యకార నాయకులు. గట్టు ఆంజనేయులు, పసుపుల మల్లయ్య, పుట్ట ఆంజనేయులు, అనుకలి విష్ణు, బాల నారాయణ, శివమణి, కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 106 ఫిర్యాదులు.

### - ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి కృషి.

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



**గద్వాల టౌన్ సూర్యన్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 అందగా ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందంగా ఉంది.

### ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందంగా ఉందని ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజవర్గ వ్యాప్తంగా మహిళలకు, యువతీ, యువకులకు 300కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై సుంకిరెడ్డి కృష్ణారెడ్డి ఆనందం వ్యక్త చేశారు, సోమవారం తుక్కుగూడ లోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ లో మహిళలు ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగా కంపెనీని ఆయన సందర్శించారు, ఈ సందర్భంగా సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... మహిళలు ఉద్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు,వైద్య,గృహ అవసరాలపై భారం తగ్గుతుందన్నారు, ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్ర పోషించగలుగుతున్నారు, సమాజంలో మరింత గౌరవం, గుర్తింపు, ఒక కుటుంబం మొత్తానికి గొప్పఆర్థిక భరోసానిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు, వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంతో పాటు కల్వకుర్తి, ఆమనగల్ మండలాల నుండి 71 మంది మహిళలు ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తి చేసుకుని ఉద్యోగాలలో చేరారు, ఇప్పటికే 300 మంది వరకు ఉద్యోగాల్లో చేరి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని, ఇంతమంది మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని,ఇలాంటి కార్యక్రమాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరెన్నో చేయాలని ఆయన ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్,శ్రీపతి,కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## పత్తి కొనుగోలు పై శ్రద్ధ చూపిన ఎమ్మెల్యేకు రైతులు ధన్యవాదాలు

**ఉండవల్లి సూర్య న్యూస్ :** తెలంగాణ పత్తి మిల్లుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బంధు పిలుపు సోమవారం నాడు స్లాబ్ బుక్ చేసుకున్న పత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక చురువ తీసుకొని పత్తి కొనుగోలు చేయాలని మిల్లు యజమానులతో జోగులమ్మ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ తో మాట్లాడి కొనుగోలు చేసేతట్లు చర్యలు తీసుకోవడం జరిగింది. రాత్రి 7 గంటల వరకు స్థానిక ఎమ్మెల్యే విజయుడు మార్కెటింగ్ జిల్లా అధికారి పుష్పాతమ్మ రైతులకు ఇబ్బందులు కలవకుండా ప్రత్యేకంగా చొరవ తీసుకొని కొనుగోలు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు జరిగాయి ఫలితము దక్కింది.17న స్లాబ్ బుక్ చేసుకున్న రైతులందరి కొనుగోలు చేసేందుకు సుగ మనమయింది ఉన్నతాధికారుల అనుమతులతో అనుమతులు పొంది కొనుగోలు ప్రారంభించారు .అందుకు రైతులు అధికారులకు స్థానిక ఎమ్మెల్యే విజయుడు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెక్రెటరీ ఎల్లస్వామి ఎస్సై శేఖర్ సీసీఐ అధికారులు పిఏసిఎస్ చైర్మన్ రవీందర్ రెడ్డి పోలీస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఉమర్ కుటుంబానికి స్నేహితులు 35000/- రూ ఆర్థిక సహాయం.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపురం మండలం జానాపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ఏండి ఉమర్ అనారోగ్య రీత్యా గత వారం క్రితం చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పెబ్బేరు 1995-96 టెన్త్ క్లాస్ విద్యార్థులు అందరు కలిసి ఉమార్ కుటుంబానికి 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది.

## గచ్చిబౌలికి బస్సు సౌకర్యం పట్ల హర్షం



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి నుండి గచ్చిబౌలికి బస్సు సౌకర్యం పట్ల మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ శ్రీనివాస్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కోసం ఇటీవల ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషినికి బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించుకోవడం జరిగిందని శ్రీనివాసులు తెలిపారు. స్పందించిన డిపో మేనేజర్ సుభాషిని గచ్చిబౌలికి ఎమ్మెల్యేతో నూతన బస్సు ను ప్రారంభించడంపై ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు, ఇతర ప్రయాణికులకు, ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని గోవిందు శ్రీనివాసులు పేర్కొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న బొలెరో వాహనం పట్టివేత

### - టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌక్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీల సమయంలో బొలెరో వాహనాన్ని పట్టుకొని పరిశీలించగా ఆ వాహనంలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిసి, డ్రైవర్ చిట్టిమోల్ల రమేష్ తండ్రి భీమప్ప, దామరగిద్ద మండలం, ఉల్లిగుండం గ్రామంకు చెందిన వ్యక్తి, వల్లంపల్లి నుండి జాజపూర్ వైపు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమయంలో పట్టుకోవడం జరిగింది అని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాంమని అన్నారు.అక్రమ రవాణా చేసిన బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## గాలి పోచమ్మ గుడిని పునర్నిర్మించాలని వినతిపత్రం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** గాలి పోచమ్మ గుడిని, ధ్వజస్తంభాన్ని, బస్ షెల్టర్ ను కాంట్రాక్టర్ పునర్నిర్మించాలని మండల ఆర్ఐ రామాంజనేయులుకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో లోకిరేవు గ్రామస్తులు సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా లోకిరేవు గ్రామస్తులు మాట్లాడుతూ..గత కొన్ని నెలలుగా నవాబుపేట మండల కేంద్రం వయా లోకిరేవు నుండి తిరుమలాపూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి.కాగా మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో పురాతన గాలి పోచమ్మ గుడిని,ధ్వజస్తంభాన్ని,బస్సు షెల్టర్ ను,గ్రామస్తులను సంప్రదించకుండానే కాంట్రాక్టర్ తొలగించడం జరిగిందని,ప్రతి సంవత్సరం పశువులకు అంటు వ్యాధులు సోకకుండా గాలి పోచమ్మకు పూజలు నిర్వహించే వారమని,అమ్మవారి గుడిని తొలగించడంతో మా గ్రామానికి అరిష్టం జరుగుతుందని,దీంతో గ్రామంలోని హిందువుల మనోభావాలు దెబ్బతీశారని, అలాగే గ్రామ చౌరస్తాలో గల దాదాపు 200మీటర్ల ఎత్తునున్న పురాతన రోడ్డును తొలగించకుండా రోడ్డు నిర్మిస్తున్నారని,దీనివల్ల ఎదురుగా వేగంగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని.కాంట్రాక్టర్ గాలి పోచమ్మ గుడిని,ధ్వజస్తంభాన్ని,బస్సు షెల్టర్ ను తిరిగి నిర్మించాలని,అలాగే 200మీటర్ల ఎత్తునున్న పురాతన రోడ్డును తొలగించి నూతన రోడ్డును నిర్మించాలని,పునర్నిర్మించని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని గ్రామస్తులు అంటున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు శ్రీనివాస్,వైభవ్ యాదయ్య,లోకిరేవు బాలయ్య గౌడ్,బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి గణేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పిస్తున్నారని, అట్టి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ లు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు అనేక రకాల సమస్యలను తెలియజేస్తున్న నేపథ్యంలో, స్వీకరించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం సమీక్ష జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు 3 నెలల పైబడి పెండింగ్‌లో నున్న దరఖాస్తులను శాఖల వారీగా సమీక్షించారు. ప్రజావాణి, సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని ఆయన తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలోనిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ నేడు ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నషా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమం ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నేడు( మంగళ వారం) కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రం అమృత్ సర్‌లో డ్రగ్స్‌కునోచెప్పాలి అని సాముహిక ప్రతిజ్ఞకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ననుసరించి నేడు మంగళవారం జిల్లాలో డ్రగ్స్ వినియోగం వలనకలిగే అనర్థాలు, దుష్ప్రభావాలపై అవగాహన కలిగించేందుకు. జయ ప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల,ధర్మాపూర్ లో జిల్లా స్థాయి సాముహిక ప్రతిజ్ఞ, అమృత్ సర్ కార్యక్రమం ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం లింక్ ను షేర్ చేయడం జరుగుతుందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలు,అంగన్ వాడిలు, పాఠశాలలు, కళాశాలలో కూడా సంబంధిత అధికారులు కార్యక్రమం లింక్ ద్వారా వీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నో చెప్పండి పోస్టర్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదానికి ముకుతాడు బిగిస్తున్న సోషలిస్టులు

### - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం



**పాలమూరు సూర్య న్యూస్:** సామ్రాజ్యవాదానికి సోషలిస్టులు మొక్కుతాడు బిగిస్తున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రపంచంలో సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానానికి అమెరికా నిరంకుశత్వానికి ప్రతిఘటన ప్రారంభమైందని, చైనా అభివృద్ధిని చూసి అమెరికా కు సంకలు జారాయన్నారు. చైనా పైన 150 శాతం పన్నులు విధిస్తాన ని ప్రగల్భాలు పలికిన ట్రంపు తోక ముడిచి ఆయనకు ఆయనే ఆంక్షలు ఎత్తివేశాడని, చైనా లేకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకులుతుందన్నారు. అందులో భాగంగానే చైనా తో కాళ్లభేరానికి ట్రంపు వచ్చాడని, బిక్స్ దేశాలు ఒకవైపు మరోవైపు అభ్యుదయ కూటమి ఇంకోవైపున సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు ఐక్యమై ట్రంప్ యొక్క టెంపరితనాన్ని ఖండిస్తున్నారని, అమెరికా పెట్టె ఆంక్షల వల్ల భారతదేశం వ్యవసాయం ,పాల ఉత్పత్తులు ,పౌల్ట్రీ కోళ్ల ఫారాలు, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి తదితర వాటిపై ఎలాంటి సు%శీ%ఖాలు లేకుండా దిగుమతుల వల్ల ఈ దేశ రైతాంగం దివాలా తీస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా మహోద్యమం సిపిఎం పార్టీ చేపడుతుందని. అమెరికాను మోడీని హెచ్చరించారు, జాతీయ రాజకీయాల్లో బిజెపి ఓట్ల కొనుగోలును కాకుండా ఓట్లనే లేకుండా 65 లక్షల ఓటర్లను జాబితా నుండి బీహార్లో తొలగించాడు ,అప్రజా స్వామీ కమని రాజ్యాంగ విరుద్ధమని దీనువల్లే బీహార్లో మళ్లీ ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిందని ,ఒకవైపు బిజెపి మతోన్మాదం, కులోన్మాదం ప్రాంతీయతత్వం, పెంచి ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వస్తున్న ,రోజురోజుకు బిజెపి పలుకుబడి తగ్గుతుందని అందుకే మోడీ స్వాతంత్ర దినోత్సవం 15 ఆగస్టు రోజు ఎర్రకోట పైన గాంధీని చంపిన గాడ్సే వారసులైన ఆర్ఎస్ఎస్ ను పొగడమంటే దేశ భక్తులను స్వాతంత్ర ఉద్యమంలో అమూల్యమైన త్యాగాలు చేసిన వారిని అవమానించడమే కాకుండా, రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌకికత్వాన్ని మంటగలిపి మరో మతోన్మాద చర్యలను దేశంలో సృష్టించడానికి మోడీ ప్రయత్నిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఢిల్లీలో మోహన్ భగవత్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత 30 ఏళ్ల పాటు హిందుత్వ మతోన్మాదం దేశాన్ని పట్టి పీడించిందని, అది తగ్గుముఖం పడుతున్న దశలో మరో మతుర, వారణాసి లో ఉన్న మసీదులను కూల్చే మతోన్మాద చర్యలకు బిజెపి సిద్ధం ,కావడాన్ని దేశ ప్రజలు దేశభక్తులు ప్రజాస్వామ్యవాదులు శక్తులు లౌకిక శక్తులు తీవ్రంగా ప్రతికటించి పోరాడాలన్నారు, రాష్ట్ర రాజకీయాల్లో బిజెపిని దూరంగా పెట్టాలని ,కాంగ్రెస్కు ప్రత్యామ్నాయం టిఆర్ఎస్సేనని బిజెపిని రాష్ట్రంలో ఎంటర్ కాకుండా దాని మతోన్మాద కులహంకార చర్యలను ప్రజల్లో ఎండగట్టాలని లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కలిసి బలోపేతమైన ప్రజా ఉద్యమాల నిర్మించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా రాజధాని అయిన న్యూయార్క్ లో మేయర్ జోహ్రాన్ మమ్దాని గెలవడం సోషలిస్టులకు కమ్యూనిస్టులకు నూతన ఉత్తేజం కలిగించిందని, ప్రపంచంలో భవిష్యత్తు రాజకీయాలు సోషలిజమే ప్రత్యామ్నాయం తప్ప మరో సిద్ధాంతం లేదని, సోషలిజమ్ కొన్ని ఒడిదుడుకులు వచ్చినా ,నేడు శ్రీలంక బంగ్లాదేశ్ ,నేపాల్ తదితర దేశాల్లో ఏర్పడిన కూటములో ప్రభుత్వాలు సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానాలకు వ్యతిరేకంగా నిలబడ్డాయని ,చైనా అభివృద్ధి అమెరికాను అధిగమించబోతుందని ,కమ్యూనిజం సోషలిజం లోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, కేరళ ప్రభుత్వం నిరుపేదలు లేని రాష్ట్రంగా నేడు అసెంబ్లీలో ప్రకటించడం కమ్యూనిస్టుల కే సాధ్యమని అందుకే మతోన్మాదా ప్రాంతీయవాద అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని. స్థానిక సమస్యలను తీసుకొని ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ప్రతి సమస్యలో కమ్యూనిస్టులు ప్రజలకు అండగా నిలబడాలని మహబూబ్నగర్ జిల్లాలో ప్రజా ఉద్యమాల ద్వారానే సిపిఎం ను విస్తరించాలని పిలుపునిచ్చారు సిపిఎం జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడుతూ జిల్లాలో కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల26వ తారీకు పెద్ద ఎత్తున కలెక్టరేట్ ను ముట్టడించాలని విస్తృతంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల్లో కమ్యూనిస్టు కార్యకర్తలు పనిచేసి పార్టీని విస్తరించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టీ సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు, జయలక్ష్మి, వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బార్, నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట రామరెడ్డి , కిల్లె గోపాల్ ,నల్లవెల్లి కురుమూర్తి ,%ఎ%మోహన్ ,చంద్రకాంత్ ,జగన్ నరసింహ ,లక్ష్మయ్య ప్రశాంత్ ,రాజ్ కుమార్, ఖమర్ అలీ, కిష్టయ్య, రామదాసు, ఆది విష్ణు, హన్మంతు, భరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## షాపుల ముందు వాహనాల అక్రమ పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు

### - షాపు యజమానులకు ట్రాఫిక్ పై అవగాహన:వనపర్తి ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు సోమవారం వనపర్తి ట్రాఫిక్ ఎస్ఐ సురేంద్ర, ట్రాఫిక్ పోలీసులు రవి గౌడ్ , నరసింహలతో తోపాటు పలువురు పోలీసులు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి వ్యాపారుల సామాజిక బాధ్యతని, అందుకు షాప్ యజమానులు కూడా స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.షాపుల ముందు వాహనాలు నిలిపివేయడం వల్ల అత్యవసర సేవలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని అన్నారు.ట్రాఫిక్ నియమాలు అతిక్రమిస్తే కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా షాపు యజమానులు తమ తమ షాపుల ముందు విచ్చలవిడిగా వాహనాలు నిలపకుండా జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనుకు వినతిపత్రం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని అవుసలోనిపల్లి గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ, మా గ్రామానికి సమీపంలోని పెద్దజట్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో అవుసలోనిపల్లి రైతులు దాన్యాన్ని అక్కడికి తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మా గ్రామ రైతుల సౌకర్యార్థం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అవుసలోనిపల్లిలోనే ఏర్పాటు చేయాలి అని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్‌కాంత్, జిల్లా బ్యాంకింగ్ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, పీకే ఆంజనేయులు, ఓబులాపురం నాగరాజు, బాలస్వామి, గుడిసె వెంకటయ్య, జట్రం పోలప్పతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు శాస్త్రీయంగా ఆలోచించాలి - డా. ప్రతిభ




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గైనకాలజిస్ట్ డాక్టర్ పి ప్రతిభ హాజరై ప్రసంగించారు .డా ప్రతిభ మాట్లాడుతూ ,సమాజంలో ఇంకా అమ్మాయిలపై దాడులు జరుగుతున్నాయని అనేక రకంగా ఇబ్బందులు అవమానాలు ఎదుర్కొంటున్నారని వాటి నుండి బయటపడే విధంగా శాస్త్రీయంగా ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు .అదేవిధంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అవగాహన కల్పించారు .నిరంతరం అప్రమత్తంగా లేకపోతే సమాజంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు .ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనాథ్ ,భరత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ ,దేశంలో ఇంకా లింగ సమానత్వం లేక అమ్మాయిలు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసుకుని అవమానాలు ఎదుర్కొంటూ సమాజంలో బతుకుతున్నారని వాటన్నిటికీ వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గర్ల్స్ నూతన కమిటీ ఎన్నిక : మహబూబ్నగర్ గర్ల్స్ సబ్ కమిటీ నూతన కన్వీనర్ గా హేమలత ,కోకన్వీనర్లుగా జ్ఞాపిక ,నవ్య, రాధిక ,కమిటీ సభ్యులుగా స్రవంతి ,నవ్య ,మనీషా ,రేణుక ,వైశాలిలను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి భరత్ తెలిపారు.

## నేడు డయల్ యువర్ డీఏం



**గద్వాల టౌన్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా పరిసర ప్రాంత ప్రజలు ఆర్టీసీ రవాణా సమస్యలపై బుధవారం డయల్ యువర్ డీఏం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 వరకు మీ సమస్యలను 9959226290 కు తెలియజేయాలని డీఎం కోరారు.

## సమ్మె ముగిసే వరకు పత్తి తేవొద్దు మార్కెట్ చైర్మన్ శివారెడ్డి

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** జినింగ్ మిలుల్ల సమ్మె ముగిసే వరకు పత్తి రైతులు అమ్మకానికి  తీసుకురావద్దని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కాటన్ జిన్నింగ్ మిల్లుల యజమానులు సోమవారం నుంచి చేస్తున్న నిరవధిక బంద్ కారణంగా రేపు 18న మంగళవారం కూడా యధావిధిగా బంద్‌ను కొనసాగుతున్న నేపథ్యంలో వారితోచర్చలు ముగిసేవరకు రైతులు ఎవ్వరు కూడా సీసీఐ జిన్నింగ్ మిల్స్‌కు పత్తిని విక్రయానికి తీసుకు రావొద్దనికోరారు. ఈ విషయాన్ని గమనించి అందరూ రైతుసోదరులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విత్తనోత్పత్తితో అన్నదాతలకు అధిక లాభాలు : డాక్టర్ ఎంవీ. నగేష్ కుమార్





**బిజినేపల్లి సూర్య న్యూస్ :** రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లోనే నాణ్యమైన విత్తనోత్పత్తి చేపడితే అధిక లాభాలు ఆర్జించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, రాజేంద్రనగర్ డైరెక్టర్ సీడ్స్ డాక్టర్ ఎంవీ. నగేష్ కుమార్ అన్నారు. నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మహదేవునిపేట గ్రామానికి చెందిన మహిళా రైతు విజయ పోలంలో తాము పంపిణీ చేసిన కేఎన్ఎం-1638 అనే వరి రకం పంటను పరిశీలించి రైతులకు విత్తనోత్పత్తి ద్వారా కలిగే లాభాలను వివరించారు. నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1044 మంది ఉత్తమ రైతులను గుర్తించి వారందరికీ ఉచితంగా కేఎన్ఎం-1638 వరి విత్తనం అందజేసి విత్తనోత్పత్తిని ప్రోత్సహించినట్లు తెలిపారు. విత్తనోత్పత్తి చేపట్టే విత్తన రకం, పంట కాలం, నీటి వినియోగం, తెగుళ్ళను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకొని విత్తుకోవాలని సూచిం చారు. విత్తనోత్పత్తి సాగులో తీసుకోవల్సిన జాగ్రత్తలను. యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించి ప్రోత్సహించారు. విత్తనోత్పత్తి చేపట్టడం ద్వారా రైతులకు విత్తన ఖర్చులు తగ్గడంతో పాటు కల్తీ లేని నాణ్యమైన విత్తనం సాగు చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులు పొంది ఆదాయం పొందవచ్చని తెలిపారు. పాలెంలోని ఆర్ ఏ ఆర్ ఎస్ ఏడీఆర్ డాక్టర్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ యాసంగిలో సాగు చేసే వివిధ పంటల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలను, తెగుళ్ల నివారణకు చేపటాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. అలాగే రైతులకు వివిధ పంటల సాగులో ఎలాంటి సందేహాలు: ఉన్నా వ్యవసాయ శాస్త్రవేత్తలను కలిసి నివృత్తి చేసుకొని లాభదాయకమైన సాగు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, మాట్లాడుతూ  రైతు సోదరులు  సాగు లొ సమయాను సరంగా వాతావరణ మార్పులకు అనుగుణంగా సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ బి.రాజశేఖర్,తదితరులు ఉన్నారు.

## రైతులకు 'సేమ్ క్యాంటీన్' ద్వారా బంపర్ ఆఫర్: కోటి రూపాయల బీమా, నిత్యావసరాలపై 40% సబ్సిడీ



**ఐజ సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం రైతు కుటుంబాల భద్రత మరియు ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రవేశపెట్టిన అన్నదాత స్మార్ట్ కార్డ్ పథకం కింద అయిజ మండలంలోని పులికల్ గ్రామంలో 'సేమ్ క్యాంటీన్ సేవలను జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి ప్రారంభించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన అర్హులైన రైతులకు సేమ్ క్యాంటీన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పులికల్ గ్రామ రైతులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్రం ప్రవేశపెట్టిన నూతన పథకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని మోదీ గారి సారధ్యంలో రైతుల అభివృద్ధి, భద్రత కోసం తీసుకున్న అన్నదాత స్మార్ట్ కార్డు పథకం ఒక పెద్ద సంస్కరణ అని కొనియాడారు.?1 కోటి విలువైన జీవ బీమా: ఆకస్మిక మరణాలు, ప్రమాదాలు వంటి సందర్భాల్లో రైతు కుటుంబానికి ఈ ఆర్థిక రక్షణ లభిస్తుంది. ఇది గ్రామీణ రైతులకు ఒక పెద్ద భరోసా అని ఆయన అన్నారు.సేమ్ క్యాంటీన్ కార్డు తీసుకున్న వారు కిరాణా వస్తువులపై 40 శాతం సబ్సిడీ పొందవచ్చని, ఉదాహరణకు రూ. 100 విలువైన వస్తువు కేవలం రూ. 60/-లకే లభిస్తుందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వ కార్డులను తీసుకోవాలని కోరారు.వ్యవసాయం, పశుసంవర్ధన, చిన్న వ్యాపారాల కోసం ?25 లక్షల వరకు వ్యవసాయ మరియు ముద్ర రుణాలు అధిక సబ్సిడీతో లభిస్తాయి.60 సంవత్సరాలు దాటిన వృద్ధ రైతులకు సంవత్సరానికి ?10,000 వార్షిక పెన్షన్ అందుతుంది. అలాగే, మహిళా రైతులకు కూడా సంవత్సరానికి ?6,000 పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు.రైతులకు 50% వరకు సబ్సిడీతో గృహోపకరణాలు, వ్యవసాయ పరికరాలు లభించే ఆర్మీ తరహా క్యాంటీన్ సదుపాయం కూడా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.వీటితో పాటు, డెబిటి బ్యాంకింగ్ సదుపాయం, ఆన్‌లైన్ వైద్య సేవలు, రైతు పనుల్లో జరిగే ప్రమాదాలకు ప్రత్యేక బీమా, రైతు కుటుంబంలోని నిరుద్యోగులకు స్వయం ఉపాధి సహాయం వంటి అనేక ప్రయోజనాలు ఈ కార్డు ద్వారా లభిస్తాయని రామచంద్రారెడ్డి వివరించారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే మెగారెడ్డి పర్యటన

**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం వనపర్తి శాసనసభ్యుడు తుడిమేగారెడ్డి పర్యటించడం జరుగుతుంది మొదటగా ఉదయం 9 గంటలకు తాటిపాముల గ్రామంలో ఐకెపి పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 9:30 గంటలకు కంభలాపూర్ గ్రామంలో  ఐ కే పి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమం ఉంటుంది. ఉదయం 10:00 గంటలకు నాగరాల గ్రామంలో ఐ కే పి మరియు పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారు. ఉదయం 10:30 గంటలకు శ్రీరంగాపూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అక్కడినుంచి ఉదయం 11:00 గంటలకు నాగసానిపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. పెబ్బేరులో మధ్యాహ్నం 03:45 గంటలకు విలేకరుల కాలనిలో వాటర్‌పైపులైన్‌కు భూమిపూజా కార్యక్రమం చేయడం జరుగుతుంది. సాయంత్రం:5:00 జనంపేట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఎండీ.ఉమర్ కుటుంబసభ్యలను పరామర్శించి అనంతరం వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేస్తారు. సాయంత్రం 6:00 గంటలకు శేరుపల్లి గ్రామంలో వరికొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. కావున ఈ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మరియు పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సింగిల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ముఖ్య కార్యకర్తలు కోరడం జరిగింది.

## కేబీఎస్ బ్యాంకు రజితోత్సవ వేడుకలు

### - నమ్మకమైన సేవలే లక్ష్యం మేనేజర్ రుద్ర గౌడ్



**ఐజ సూర్య న్యూస్ :** ఖాతాదారులకు నమ్మకమైన మరియు అత్యుత్తమ సేవలు అందించడమే తమ బ్యాంకు ప్రధాన లక్ష్యమని కేబీఎస్ బ్యాంక్ అయిజ శాఖ మేనేజర్ రుద్ర గౌడ్ అన్నారు. అయిజ పట్టణంలోని కేబీఎస్ బ్యాంకు స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం ఘనంగా రజితోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ రుద్ర గౌడ్, ఖాతాదారుల సమక్షంలో కేకులు కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ రుద్ర గౌడ్ మాట్లాడుతూ, గత 25 సంవత్సరాలుగా తమ బ్యాంకు ఖాతాదారులకు నమ్మకమైన సేవలు అందిస్తూ, వారి ఆర్థిక అవసరాలను తీర్చేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని తెలిపారు. బ్యాంకు అందిస్తున్న సేవలు గ్రామీణ ప్రాంతాల్లో రైతుల కోసం వ్యవసాయ రుణాలు. చేతివృత్తుల వారికి తగిన రుణ సదుపాయం. డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేట్లు. గృహ రుణాలు అందించడం. కేవలం ఆర్థిక సేవలే కాకుండా, సామాజిక బాధ్యతతో కూడా కేబీఎస్ బ్యాంక్ ముందుకు సాగుతోందని ఆయన వివరించారు. ఖాతాదారులు బ్యాంకు అందిస్తున్న అన్ని ప్రత్యేక పథకాలు, సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆయన సూచించారు. ఈ రజితోత్సవ వేడుకల్లో అయిజ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ఖాతాదారులు, గ్రామ ప్రముఖులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**నర్వ సూర్య న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లను సోమవారం రోజు అడిషనల్ కలెక్టర్ సంచిత్ అగర్వాల్ తనిఖీ చేయడం జరిగింది. లబ్ధిదారులను త్వరగా ఇండ్లు పూర్తి చేయాలని కోరారు. లబ్ధిదారులు బేస్మెంట్ బరంతి నింపుకోవడానికి మొరం  కావాలని అలాగే నాణ్యమైన ఇసుకను తక్షణమే సరఫరా చేయాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. సకాలంలో బేస్మెంట్ లకు లక్ష రూపాయలు తమ ఖాతాలో పడ్డవని ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో  పిడి శంకర్ నాయక్, డిఆర్డిఏ జిల్లా అధికారి, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్. మరియు హౌసింగ్ ఏ ఈ.వినయ్, గ్రామ సెక్రెటరీ బుచ్చా రెడ్డి.  నర్వ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శరణప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం వీరంరాజుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నట్టువంటి గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి పనులను సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు గిరివర్ధన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి కషన్న యాదవ్, మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్, మాజీ ఎంపిటీసీ తిరుపతయ్య, తాజామాజీసర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్ మైలారం, ఉపాధ్యక్షులు మషన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి,ఎస్టి సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉమామహేశ్వర డైరెక్టర్ సైదులు, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, నాగయ్య గౌడ్, మైలారం సుధాకర్, రాజేందర్,మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేశ్, కుర్మయ్య, గంగపుత్ర నరసింహ, ఎంపీడీవో జెట్టి డిటి కేశవులు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలి

### - మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు



**ధరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని ప్రాథమిక పాఠశాల రేవులపల్లి క్యాంపును సందర్శించి ఉపాధ్యాయుల బోధనను మరియు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థికి చదవడం రాయడం మరియు చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించడం అయినది. 5.0 లో భాగంగా పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్నభోజనాన్ని పరిశుభ్రంగా చేయించాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడం అయినది. జడ్.పి.హెచ్.ఎస్ రేవులపల్లి పాఠశాలను సందర్శించి ఐఫ్పి బోర్డు ద్వారా చెబుతున్న పాఠాలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులందరికీ ఖాన్ అకాడమీ ద్వారా పాఠాలు వినిపించాలని ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. అందరూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణులు అయ్యేటట్లు చేయాలని, దానికి తగ్గట్టు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. పాఠశాలకు హాజరుకాని పిల్లలు ఎవరైనా ఉంటే తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేసి వారి పిల్లలు పాఠశాలకు వచ్చేటట్లు చేయాలని ఉపాధ్యాయులు తెలియజేయడం జరిగింది.

## వరి కోనుగోలు కేంద్రానికి సద్వినియోగం చేసుకోండి



**కృష్ణ సూర్యన్యూస్:** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎఓ సుదర్శన్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని గుడేబల్లూర్ గ్రామ టై రోడ్డ్ సమీపంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు (సబ్ సెంటర్) కేంద్రాన్ని ఎఓ సుదర్శన్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులందరూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను దళారుల చేతిలో పెట్టి నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బస్వరాజ్, మాజీ ఎంపీటీసీ నారాయణ, అధ్యక్షులు భారతమ్మ విజయలక్ష్మి గంగమ్మ వివోఏలు లింగప్ప, మహేందర్, రైతులు గుండప్ప, నాగేశ్వర్ రావు,మహాదేవ్, రమేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

### - ఇందిరమ్మ ఇండ్లకు కొత్త జీవో
### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నర్వ సూర్యన్యూస్:** మండలంలో ఇందిరమ్మఇండ్ల లబ్ధిదారులను ప్రోత్సహించి వారికి మంజూరైన ఇండ్లను త్వరగా నిర్మించుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం నర్వ మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, నర్వ యాస్పరేషన్ బ్లాక్ పై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నర్వ మండలం జిల్లాలోని మిగతా మండలాల కంటే చివరి స్థానంలో ఉందని అసహనం వ్యక్తం చేశారు. మండలానికి మొత్తం 308 ఇండ్లు మంజూరు కాగా వాటిలో 170 ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు వేశారని, 98 బేస్ మెంట్ దశలో, 10 స్లాబ్ దశలో, మరో 17 గోడల దశలో కొనసాగుతున్నాయని తెలుపుతూ త్వరితగతిన నిర్మాణాలలో వేగం పెంచేలా పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రత్యేక అధికారి లబ్ధిదారులను మోటివేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. జులై నెలలో ప్రక్రియ మొదలైనా, నేటికి నర్వ మండల ప్రగతి సాధించక పోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించడం ద్వారా నిర్మాణాల్లో వేగం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. లబ్ధిదారులకు ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, మహిళా సంఘాలు, పీఎం ఈజీపీ, శ్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేలా వారికి ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పాటు ఇంకుడు గుంత ఏర్పాటు తప్పనిసరి అని, ఒక్కో ఇంటికి 6 మొక్కలను అందజేయాలన్నారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం కొత్త జీవో ను జారీ చేసిందని, ఆ జీవో ప్రకారం 30 స్వేర్ యార్డ్స్ స్థలం ఉన్న వారికి జీ ప్లస్ ఇల్లు నిర్మించుకునేలా వెసులుబాటు కల్పించిందని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ తెలిపారు. యాస్పిరేషన్ బ్లాక్ కార్యకలాపాలను పర్యవేక్షణ చేయాలి. జిల్లాలో యాస్పిరేషన్ బ్లాక్ కింద ఎంపికైన నర్వ మండలంలో నీతి అయోగ్ మార్గ దర్శకాల ప్రకారం అన్ని అంశాలలో ప్రగతి అందించేందుకు సంబంధిత అధికారులు ప్రణాళిక ప్రకారం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మార్గ దర్శకాల ప్రకారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారానికోసారి సందర్శించాలని, గర్భిణీలు, బాలింతలకు సరైన న్యూట్రిషన్ పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. శ్యామ్ మ్యామ్ పిల్లల పెరుగుదలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. యాస్పిరేషన్ బ్లాక్ నీతి అయోగ్ పరిధిలోని ప్రతి పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్ తప్పని సరిగా ఉండాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం కోసం రైతులకు 15 లక్షలు మంజూరు అయినట్లు కలెక్టర్ ప్రకటించారు. యాస్పిరేషన్ బ్లాక్ పరిధిలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రగతి సాధ్యం అవుతుందని చెప్పారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ ల ఏర్పాటు కోసం , నర్వ కేజీబీవి పాఠశాలకు సోలార్ కిచెన్ కోసం 58 లక్షలు మంజూరైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కాగా నీతి అయోగ్ లో నర్వ మండలం ఎంపిక కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని ఆమె పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ఇన్నోవేటివ్ ప్రాజెక్టు కింద నర్వ ఎంపిక కావడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలిపారు. సమీక్షలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డిఆర్డిఓ మొగులప్ప, డిప్యూటీ డీ అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి అఖిలారెడ్డి, సిడిపివో, ఎంఈవో, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు చేయాలని రైతులు రాస్తారోకో

### - మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**మాగనూర్ సూర్యన్యూస్:** మండలంలోని వడ్వాట్ శివారులో ఉన్న బసవేశ్వర పత్తి మిల్లు యాజమాన్యం కొనుగోలు కేంద్రం నిలిపివేయడంతో రైతులు ఆగ్రహంతో 167వ జాతీయ రహదారి వడ్వా టు గేటు వద్ద ట్రాక్టర్‌తో రోడ్డుపై అడ్డముగా పెట్టి రైతులు సోమవారం సాయంత్రంరాస్తారోకో నిర్వహించారు. రైతులు చేస్తున్న రాస్తారోకో కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని మద్దతు తెలుపుతూ మాట్లాడారు ప్రభుత్వానికి రైతులంటే చులకనాగా చూస్తున్నారని వారు మండిపడ్డారు. పత్తి మిల్లు యజమానులు సీసీఐ అధికారులు రైతులకు ఎలాంటి సమాచారము ఇవ్వకుండా పత్తి కొనుగోలు నిలిపివేయడం ఎంతవరకు సమంజసమన్నారు. గత రెండు రోజులు క్రితం స్లాట్ బుక్కు తీసుకుని సోమవారం పత్తి అమ్మడానికి స్లాట్ బుక్ చేసుకున్న రైతులు కొనుగోలు కేంద్రం వద్దకు పత్తి లోడుతో వాహనాల ద్వారా తీసుకొని వస్తే మిల్లు యజమానులు పత్తి కొనుగోలు చేయము సమ్మె ఉందని చెప్పడం ఎంతవరకు సమంజసం ఉన్నారు .రైతులను ఇబ్బంది పెట్టడం తో రైతుల అగ్రహం వ్యక్తం చేశారు. మిల్లర్లు ప్రతిరోజు తేమ పేరిట పత్తి కొనుగోలు చేయకుండా నిరాకరించడం కాకుండా ఎకరాకు కేవలం ఏడు క్వింటాళ్ల కొనుగోలు చేస్తామంటూ కొత్త నిబంధనలు పెట్టినా సీసీఐ అధికారుల వల్ల రైతులు పత్తిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మి క్వింటాలుకు 1500 పైన నష్టపోవాల్సి వస్తుందన్నారు. స్లాట్ బుక్కు చేసుకొని పత్తిని కిరాయి వాహనాల ద్వారా తీసుకుని రావడం రైతులకు భారముగా మారుతుందన్నారు .రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధించిన అధికారులు రాస్తారోకో దగ్గర వచ్చి స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పత్తిని కొనుగోలు చేసే విధముగా చూస్తామని చెప్పడంతో రైతులు రాస్తారోకో, ధర్నాను విరమించారు. మూడు గంటలకు పైగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడం వల్ల. వాహనాలు ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అలంపూర్ సూర్య న్యూస్ :** సోమవారం అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ మండలం గొందిమల్ల మరియు క్యాతూర్ గ్రామము కృష్ణానదిలో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2025- 26 సంవత్సరానికి 100% రాయితీతో చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్సకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. బీసీలు సమాజంలో ఎదిగినప్పుడే బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కొకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757